VISALAANDHRA Phone 5301

ఉదయం

Regd. No. H 203

విశాలాంధ్ర

7026696

సంపుటి 17, సంచిక 303] విజయవాడ 15—2—1968 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 51-00
6 నెలలకు	రు. 22-00	....	రు. 25-50
3 నెలలకు	రు. 11-25	....	రు. 12-75
నెలకు	రు. 3-75	....	రు. 4-25

విశాఖలో సోవియట్ నౌకా దళాధిపతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 14

సోవియట్ నౌకా దళాల ప్రధానాధికారి అడ్మిరల్ సెర్జీ గోర్షోవ్ విశాఖపట్నంలోని నౌకారేవు కర్మాగారాన్ని సోమవారంనాడు దర్శించారు.

బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరకు శాసనసభలో శృంగభంగం

ఐక్యసంఘటనసభ్యుల నల్లజెండాల ప్రదర్శన మధ్య ప్రసంగించటానికి వీలుగాక వచ్చిన మూడు నిముషాల్లో దొడ్డిదారిన పరారీ

తదనంతరం జరిగిన శాసనసభను నిరవధికంగా వాయిదావేస్తూ స్పీకర్ బెనర్జీ రూలింగ్

గతంలో తానిచ్చిన రూలింగ్‌ను మార్చుకోవలసిన కారణం కన్పించలేదని ప్రకటన

శాసనసభ నిరవధికంగా వాయిదా

కలకత్తా, ఫిబ్రవరి 14

బెంగాల్ రాష్ట్ర శాసనసభను స్పీకర్ శ్రీ విజయకుమార్ బెనర్జీ నేడు నాలుగు గంటలకు నిరవధికంగా వాయిదా వేశారు.

నవంబరు 29న ఘోష్ ప్రభుత్వాన్ని గుర్తింపనిరాకరిస్తూ తాను ఇచ్చినరూలింగ్‌ను మార్చుకొనడానికి కారణమేదీ కన్పించలేదని స్పీకర్ చెప్పారు.

"నా రూలింగ్‌ను మార్పు చేసుకొనేందుకు వత్తిడి చేసే తుది నిర్ణయం ఏదీ ఇంతవరకు జరగలేదు. నేను శాసన సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నాను" అని స్పీకర్ సభ నుండి వెళ్ళిపోయారు.

ప్రతిపక్ష బెంచీలనుండి హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

స్పీకరు శాసనసభలో ప్రవేశిస్తూండగా, గవర్నరు ప్రసంగానికి అభినందన తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టినట్లు సౌరీంద్ర

(మిగతా 2 వ పేజీలో)

ఐక్యసంఘటన హెచ్చరికను పెడచెవినబెట్టి. బెంగాల్ ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో ప్రసంగించబోయిన రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీరకు శృంగభంగం జరిగింది.

సభలో గవర్నర్ ప్రసంగించకుండా నిరోధించటంలో ఐక్యసంఘటన శాసనసభ్యులు కృతకృత్యులయ్యారు. గవర్నర్ వేదికను ఐక్యసంఘటన సభ్యులు ఆక్రమించుకొని, నల్లజెండాల ప్రదర్శన జరిపారు మూడు నిముషాల్లో సభను ముగించి గవర్నర్ దొడ్డిదోవన పారిపోయారు.

బహుశా ఏ రాష్ట్ర గవర్నర్‌కు ఇటువంటి పరిస్థితి ఇంతవరకు ఎదురయి వుండివుండదని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు. ఉభయ సభల సంయుక్త సమావేశం అనంతరం జరిగిన శాసనసభ సమావేశాన్ని స్పీకర్ శ్రీ బెనర్జీ తిరిగి నిరవధికంగా వాయిదావేసి రూలింగ్ యిచ్చారు.

కాంగ్రెసు, పి. డి. యస్. ఎక్కువమంది ఒంటిగంట కాగానే శాసనసభ హాలులో ప్రవేశించారు.

రెండు గంటలకు సమావేశం ప్రారంభం అయ్యింది.

గం. 1.30 నిముషాలకు ఐక్యసంఘటన సభ్యులు శాసన సభలోకి వచ్చారు. వస్తూ జేబుల్లో వుంచుకున్న నల్ల జెండాలు తీసి "ధర్మవీరా వెనక్కిపో" అని నినాదాలు ఉచ్చరించారు.

శాసనసభ ప్రాంగణం చుట్టూ పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు జరిగింది. శాసన సభకో వచికి ప్రేక్షకుల్ని ఎవరినీ రానీయలేదు.

శాసనసభకు హాజరయ్యే అధికారులు, సభ్యులు లేకపోతే సంఖ్యాపైకూడా అంక్షలు పెట్టారు, శాసనసభ రక్షణ సిబ్బంది సంఖ్యను రెట్టింపు చేశారు.

గం. 1.45 నిముషాలకు ఐక్యసంఘటన శాసనసభ్యులు కొందరు శాసనసభా భవనం గేటుకు అడ్డంగావచ్చి నిలబడ్డారు.

నూతనంగా ఏర్పడిన నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యులు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లపై తాము తెచ్చిన అవిశ్వాస తీర్మానాలను ఉపసంహరించుకుంటున్నామని ఈరోజు స్పీకర్‌కు లేఖలు వ్రాశారు.

"ధర్మవీరా వెనక్కిపో" అంటూ మిన్నుముట్టేలా నినాదాలు చేస్తూ ఐక్య

(మిగతా 2 వ పేజీలో)

శాసనసభకు నేషనల్ ఫ్రంట్ గైర్ హాజరు

కలకత్తా, ఫిబ్రవరి 14

కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి నూతనంగా ఏర్పడిన, నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ డిప్యూటీ నాయకుడు, అతుల్ ఘోష్ నేడు శాసనసభ స్పీకర్ శ్రీ విజయకుమార్ బెనర్జీకి లేఖ వ్రాస్తూ, ఈ రోజు జరిగే శాసన సభల సంయుక్త సమావేశానికిగాని ఆ తర్వాత జరిగే శాసనసభ సమావేశానికిగాని తమపార్టీ సభ్యులు హాజరు కాబోరని తెలిపారు.

ఈ నిర్ణయానికి కారణం తెలుపుతూ ప్రజాస్వామిక విధానానికి తాము పూర్తిగా కట్టుబడి వున్నామని, ప్రస్తుత స్థితిలో నేటి శాసనసభా సమావేశానికి హాజరు కావటం సుందికి కాదని తాము భావించామని శ్రీ ఘోష్ అన్నారు.

తమ పార్టీ సభ్యులు శాసనసభలో ప్రత్యేక స్థానాలు కేటాయించవలసిందిగా స్పీకర్‌ను కోరారు.

నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యులంతా ఘోష్ ఇంటివద్దగల పార్టీ కార్యాలయంలో వుంటారని అన్నారు.

గజం 25 పైసలకు విశాఖలో 6 ఎకరాలు నిజాంకు ధారాదత్తం

రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడి; ప్రభుత్వ చర్యకు ప్రతిపక్షాల తీవ్ర అసమ్మతి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14

విశాఖపట్నంవద్ద ఆరు ఎకరాల విస్తీర్ణంగల ప్రభుత్వ స్థలాన్ని నిజాం నవాబుకు (హైద్రాబాద్) గజం 25 పైసల చొప్పున ప్రభుత్వం అమ్మిన ఉదంతంపై ఈరోజు రాష్ట్ర శాసన సభలో అన్ని పక్షాల సభ్యులు మంత్రులపై ప్రశ్నలవర్షం కురిపించారు. ప్రభుత్వ చర్యకు పలువురు సభ్యులు అసమ్మతి తెలిపారు.

ఈ ఉక్కట ప్రశ్నతోనే ప్రశ్నోత్తరాల వ్యవధి చాలా మట్టుకు అయిపోయింది. భవన నిర్మాణార్థం ఈ భూమిని నిజాం కొన్నారు.

ప్రభుత్వం అమ్మిన భూమి కొండ పోరంబోకు అని అదంతా రాళ్ళమయంగా వున్నందున సాగుకు పనికిరాదని. భూమిని అమ్మే విషయంలో ప్రభుత్వం అన్ని లాంఛనాలు పూర్తిచేసేనందని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఈ భూమి ప్రభుత్వానికి అవసరంలేదని జిల్లా కలెక్టర్ పరిశీలించి చెప్పిన తర్వాతనే అమ్మకం జరిగిందని. ఈ భూమి రేటు ఎకరం 1 కి రు 500 వుంటుందని కలెక్టర్ నిర్ణయించారని కాని ప్రభుత్వం రు. 1200 వరకు పెంచిందని మంత్రి అన్నారు.

ఆ భూమి విశాఖపట్నం మున్సిపాలిటీ ప్రాంతంలో లేదనీ, యరగ వంతాయితీ క్రింద వుందని మంత్రి అన్నారు.

నిజాంకు అమ్మిన స్థలం దార్బిన్స్‌నోస్ వద్ద వున్నదని, ఆ స్థలంనుంచి చూస్తే విశాఖపట్నం పోర్టు కన్పిస్తుందని సభ్యులు చెప్పారు.

నౌకా స్థావరం. ఇతర రక్షణశాఖ కట్టడాలు వున్న ఆ ప్రాంతంలో స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులకు అమ్మటం ఉచితం కాదని, అందువల్ల ప్రభుత్వం తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ఈ స్థలంలో దేవాలయం నిర్మించటానికి, కొంతమంది ఈ స్థలాన్ని కోరారని, వారికి యివ్వని ప్రభుత్వం నిజాంకు ఎందుకు యిచ్చిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మంత్రిని నిగ్గదీశారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఎవరూ భూమిని దేవాలయ నిర్మాణానికి కావాలని అడగలేదని అన్నారు. దార్బిన్స్‌నోస్ ప్రాంతం చాలా విస్తృతమయ్యిందని, నిజాంకు అమ్మింది చాలా స్వల్పభూమి అని అన్నారు.

తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలన్న సూచనను రెవిన్యూమంత్రి తిరస్కరించారు. అలా చెయ్యటం సాధ్యం కాదని అన్నారు.

ప్రభుత్వం అమ్మిన భూమి కొండ పోరంబోకు అని అదంతా రాళ్ళమయంగా వున్నందున సాగుకు పనికిరాదని. భూమిని అమ్మే విషయంలో ప్రభుత్వం అన్ని లాంఛనాలు పూర్తిచేసేనందని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఈ భూమి ప్రభుత్వానికి అవసరంలేదని జిల్లా కలెక్టర్ పరిశీలించి చెప్పిన తర్వాతనే అమ్మకం జరిగిందని. ఈ భూమి రేటు ఎకరం 1 కి రు 500 వుంటుందని కలెక్టర్ నిర్ణయించారని కాని ప్రభుత్వం రు. 1200 వరకు పెంచిందని మంత్రి అన్నారు.

ఆ భూమి విశాఖపట్నం మున్సిపాలిటీ ప్రాంతంలో లేదనీ, యరగ వంతాయితీ క్రింద వుందని మంత్రి అన్నారు.

నిజాంకు అమ్మిన స్థలం దార్బిన్స్‌నోస్ వద్ద వున్నదని, ఆ స్థలంనుంచి చూస్తే విశాఖపట్నం పోర్టు కన్పిస్తుందని సభ్యులు చెప్పారు.

నౌకా స్థావరం. ఇతర రక్షణశాఖ కట్టడాలు వున్న ఆ ప్రాంతంలో స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులకు అమ్మటం ఉచితం కాదని, అందువల్ల ప్రభుత్వం తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ఈ స్థలంలో దేవాలయం నిర్మించటానికి, కొంతమంది ఈ స్థలాన్ని కోరారని, వారికి యివ్వని ప్రభుత్వం నిజాంకు ఎందుకు యిచ్చిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మంత్రిని నిగ్గదీశారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఎవరూ భూమిని దేవాలయ నిర్మాణానికి కావాలని అడగలేదని అన్నారు. దార్బిన్స్‌నోస్ ప్రాంతం చాలా విస్తృతమయ్యిందని, నిజాంకు అమ్మింది చాలా స్వల్పభూమి అని అన్నారు.

తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలన్న సూచనను రెవిన్యూమంత్రి తిరస్కరించారు. అలా చెయ్యటం సాధ్యం కాదని అన్నారు.

పారిస్‌కు ఉథాంట్ ఆగమనం

వియత్నాం సమస్యపై చర్చలకు

పారిస్, ఫిబ్రవరి 14

బారాక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఫ్రాన్సు విదేశాంగమంత్రి మారిస్‌షూమేతోనూ పారిస్‌లోని ఉత్తర వియత్నాం దౌత్య కార్యాలయాధిపతి మైనాన్‌తోనూ వియత్నాం సమస్యపై సంప్రతింపులు జరపడానికి నేడిక్కడికి వచ్చారు.

నేడు ఎలిసే భవనంలో ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్‌నుకూడా కలుసుకుంటారు.

ఉత్తర వియత్నాం దౌత్యకార్యాలయాధిపతితో సంప్రతింపులు జరుపుతున్నారు.

తెల్లదెరి కాలేజీ విద్యార్థినులపై కొందరు విద్యార్థులు ఆమ్లము పోసిన కారణంగా వారిని కళాశాలనుండి తొలగించారు.

సైగాన్ నగభాగంపై వీత్మిన్‌ల ఆధిపత్యం

5 శత్రుదళాల తుడిచివేత

హాంకాంగ్, ఫిబ్రవరి 14

సైగాన్ నగరంలో జనవరి 31 నుండి ప్రారంభించి 10 రోజులపోరాటం అనంతరం జాతీయ విముక్తి సంఘటన నగం నగరంపై ఆధిపత్యం వహిస్తున్నదని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

విముక్తి సంఘటన బలగాలు సైగాన్‌లో సర్వతోముఖ విజయపరంపరలను సాధిస్తున్నాయని సైగాన్‌లోని రియూదిన్ ప్రాంతంలోని దక్షిణ వియత్నాం ప్రజా విముక్తి సంఘటన బలగాలు చేసిన ప్రకటనను ఈ వార్తా సంస్థ ప్రకటించింది.

రియూదిన్ విప్లవదళాలు పోరాటం ప్రారంభించిన తొలి నిమిషాల్లోనే కీలకమైన రాజకీయ, సైనిక సంస్థలను, శత్రువుయొక్క ప్రధానమైన సైనిక స్థావరాలను తుడిచిపెట్టాయని ఈ ప్రకటన తెలిపింది.

ఇంతవరకూ ఈ ప్రజావిముక్తి సాయుధ బలగాలు, తిరుగుబాటు ప్రజానీకం తోనూ, ఇతర దేశభక్తియుత శక్తులతోనూ కలిసి సైగాన్ నగరంలో సగభాగమైన, జనసాంద్రత గల 5వ, 6వ, 7వ, 8వ, 11వ జిల్లాలను తమ ఆధిపత్యంలోకి తీసుకొనివచ్చాయి.

సైగాన్‌కు వెళ్ళే ప్రధాన రహదారి మార్గాలనూ, జల మార్గాలన్నింటినీ వీత్మిన్ దళాలు ఛేదించివేశాయి.

విముక్తి సంఘటన బలగాలు 8 వేల మంది అమెరికన్ సైనికులతోపాటు 10 వేల మంది శత్రు సైనికులను వధించడంగానీ, గాయపరచడంగానీ, బందీలుగానీ చేశాయని, శత్రు సైనికదళాలను తుడిచి పెట్టాయన్న తొలిసమాచారాన్ని ఈ ప్రకటన తెలిపింది.

కీలుబొమ్మ సైనికులు మనోస్థైర్యం కోల్పోతున్నారు. వేలాది మంది సైగాన్ ప్రభుత్వ సైన్యాన్ని వదలి పెడుతున్నారు.

రిపబ్లికన్ సైన్యాల పేరుతో చేరాలనుకుని అవుతున్న సైనికులు కకావికలై పారిపోతున్నారు, తీవ్ర నష్టాలు పొందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శత్రు నిర్మూలనకంటూ అమెరికా, దాని కీలుబొమ్మ సైనికులు ప్రారంభించిన కార్యక్రమం పూర్తిగా విఫలమైంది.

అమెరికా తన దురాక్రమణ వ్యవహారాన్ని నగ్నంగా బయటపెట్టుకొనవలసేగాడు. కీలుబొమ్మ సైన్యం. కీలుబొమ్మ హంకులు కుప్పగా కూలిపోతూ వుండడమే అమెరికా శక్తివిహీనమైందనికూడా రుజువు చేస్తుంది.

అమెరికా సామ్రాజ్యవాదులు, తమ కీలుబొమ్మ ప్రభుత్వం నిరాశా నిస్పృహతో సైగాన్‌లో ఉన్మాద వర్యలు సాగించిందని ఆ ప్రకటన తెలిపింది.

భవిష్యత్తులో సైగాన్ వారు ఇంతకు మించిన ఎన్నికల నటకాలను అమలుజరుపుతారు అని హెచ్చరించింది.

జాతీయ భాషగా తెలుగు

గుర్తించతగినదని శాసనసభ స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

భారతీయ భాషలన్నిటిలోకి తెలుగు బాగా అభివృద్ధి పొందిన భాష, జాతీయ భాషగా తెలుగును గుర్తించడానికి అన్ని విధాలాతగిన భాష అని, నేడిక్కడ జరిగిన తెలుగు సైన్సు సైటర్ కీ టోన్‌ను ఆవిష్కరిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి చెప్పారు. ఆయన తెలుగు స్వాధ్యాయం మాన్యువల్‌ను కూడా ఆవిష్కరించారు. తెలుగు సైన్సుపుస్తకాలు శిక్షణ క్లాసులను ప్రారంభించారు.

సమావేశానికి శాసనమండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

అంతకుముందు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అతిథులకు స్వాగతం చెప్పారు.

అన్ని స్థాయిలలోను తెలుగును పరిపాలనా వ్యవహారాలలో ప్రవేశపెట్టడానికి, అభివృద్ధిపరచడానికి వివిధ సాంకేతిక నిపుణులతో రాబట్టు ప్రయత్నంకూడా కృషి జరిపిందనీ దాని ఫలితంగానే ఈ కీబోర్డ్ షార్టుహాండు మాన్యువల్ సాధ్యమయ్యాయనీ అన్నారు.

తెలుగు ముద్రణలో లినో టైపు ప్రవేశపెట్టడానికి కృషిజరుగుతోందనీ, దానివల్ల అధికార భాషగా తెలుగు వాడకం సులువౌతుందనీ అన్నారు

కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజా వందన సమర్పణ చేశారు.

ఖేసాన్‌పై అణ్వస్త్ర దాడికి అమెరికాయత్నం

బరాస దౌత్య వర్గాల ఆందోళన

బి. రా. స, ఫిబ్రవరి 14

ఖేసాన్ పోరాటం మరో దీర్ఘకాలపు యుద్ధరంగంగా మారితే వియత్నాంలో అణ్వస్త్రాలను ఉపయోగించాలని ప్రస్తుతం అమెరికాలో నెనికాదికార్లు జరుపుతున్న మంతనాలు ఇక్కడ బరాస దౌత్యవర్గాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పి. టి. ఐ విలేకరి వ్రాస్తున్నారు.

ఇలాంటి ప్రతిపాదనేది లేదని గత వారంలో అమెరికా అధ్యక్షభవనం ప్రతినిధి డార్జి క్రిస్టియన్ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ప్రకటన అమెరికా అధ్యక్షుని వైఖరిని తెలుపుతున్నప్పటికీ, అనామియత్నాంలో అణ్వస్త్రాలను ఉపయోగించే ఆవశ్యకతపై జరుగుతున్న తీవ్ర ఆందోళన కలిగించే విషయమని బి.రా.స దౌత్యవర్గాలు అన్నారు.

వియత్నాంలో అమెరికా అణ్వస్త్రాలు ఉపయోగించాలని భావిస్తే పూర్తిగా ఉద్యుక్తమవుతుందని, అదర్శ వియత్నాంయుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా విస్తరించవలసి వస్తుందని బ్రిటిష్ ప్రధాని విల్సన్ గత ఆదివారంనాడు వాషింగ్టన్‌లో ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రకటించిన విషయం వారసంతకు విదితమే.

ఈ పెద్దమనిషి 20 సంవత్సరాల క్రితం ఒక డ్రైవరు.
యిప్పుడు సమితి ప్రెసిడెంటు.
షావుకారు చుక్కమ్ముతో కలసి ఈయన చేసిన పనులు ఏమిటో చూడండి
మంజులూరి చిత్రం
నిలువుదోపిడీ

విమాన దాడులు విరమిస్తే శాంతి చర్చలకు అవకాశం

వియత్నాం పట్ల భారత ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తూ లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

"ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడుల్ని ఆపితే వియత్నాంసమస్యపై శాంతి సంభాషణలు ప్రారంభం కాగలవనే భారత ప్రభుత్వం విశ్వసించుచున్నదని లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్ భగత్ అన్నారు.

పలు ఉప ప్రశ్నలకు ప్రధాని ఇందిరా గాంధీ జవాబుపూస్తూ, సోవియట్ ప్రధాని కొసిగిన్, యుగోస్లావియా అధ్యక్షులు టిటో జు.రా.న. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కూడా ఇదే అభిప్రాయాన్ని కలిగివున్నారని తెలిపాడు.

వియత్నాం సమస్యతో సంబంధంవున్న పక్షాలన్నీ కలిసి కూర్చుని, సంప్రదింపుల ద్వారా ఆసమస్యను పరిష్కరించుకోవాలనేది భారత ప్రభుత్వం అభిప్రాయమని, అయితే దురదృష్టవశాత్తు అనేక జరగనందుకు విచార పడుతున్నామని ప్రధాని చెప్పారు.

అమెరికా దాడులుదాడులు ఆపితే చర్చలకు సిద్ధమేనని హానోయ్ చేసిన ప్రకటనపై వాషింగ్టన్ వైఖరి ఏమిటో తెలిసికోవడం తమకు తెలుసుకున్నదా? అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

అమెరికా, ఉత్తర వియత్నాంలతో సహా అన్ని పక్షాలతో భారతప్రభుత్వం సంప్రదింపులు జరుపుతూనే వున్నదని శ్రీ భగత్ అన్నాడు. సమస్యఅతిక్లిష్టమైనదైనందున, ఇంకా సంప్రదింపులు జరుగుతున్నందున, వివిధ ప్రభుత్వాల వైఖరి గురించి ఇక్కడ చర్చించడం తొందరగా వుండదని మంత్రి అన్నారు.

ఏ వైపునుంచి యుద్ధవిస్తరణ జరిగినా దానినిభారతప్రభుత్వంఖండిస్తుందని అన్నారు. మన వైఖరి వియత్నాం సమస్యపట్ల సుస్పష్టం. అమెరికా విమానదాడుల్ని వేగిరపరుగా ఆపాలని మేం చెబుతున్నాం. అలా జరిగితే శాంతి చర్చలకు అవకాశం ఏర్పడుతుందని విశ్వసిస్తున్నాం" అన్నారు.

మంత్రివర్గ ప్రత్యేక సమావేశం

యిలా వుండగా వియత్నాం సమస్యపై ప్రభుత్వ వైఖరిని గురించి సమీపిండ దానికి కేంద్ర మంత్రి ప్రత్యేక సమావేశం రేపు ఏర్పాటు చేయబడింది.

వియత్నాం సమస్యపై శ్రీ వరదరాజన్ చూపిన దృక్పథం, మంత్రి వర్గ సమావేశంలో నిర్మొహమాటమైన చర్చ జరగాలని ఒక నిర్దిష్ట అభిప్రాయానికి రావాలని ఇందిరా గాంధీ అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది.

ప్రాథమిక విద్యపట్ల కేంద్రప్రభుత్వ శ్రద్ధ

ప్రాథమికోపాధ్యాయ మహాసభ విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 13

ప్రాథమిక విద్యను కేంద్ర విషయంగా తీసుకోవాలని నిన్న ఇక్కడ సమావేశమైన అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ మహాసభ కేంద్రప్రభుత్వాన్ని కోరింది

పంచాయితీ సమితులనుండి ప్రాథమిక పాఠశాలల నిర్వహణను తీసుకోవాలని ఆ తీర్మానంలో పేర్కొన్నది.

విద్యావిషయకంగా కొఠారీ కమిషన్ చేసిన సిఫారసులు అమలు పెట్టాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను తన సమావేశం కోరింది.

రాజకీయాలతో నిమిత్తం లేకుండా భాషా సమస్యను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర తత్పంబంధమైన వ్యక్తులకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

అఖిలభారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులుగా తిరిగి శ్రీ హీరాలాల్ ఎట్వారి (అస్సాం) ఎన్నికైనారు.

రు. 700 లు సంపాదించండి

రు 125/. ల జరీదుగల "బోక్సో పెరికింగ్" ట్రాన్సిస్టరు అమ్మి నెలకు రు. (100. లు. అపైన సంపాదించండి. సాంపిల్ ట్రాన్సిస్టరు మరియు ఉచిత వివరములకు వ్రాయండి.

The Manager (V A - 68)
P. Box 1307. DELHI - 6

రాజభరణాల రద్దుపై జాప్యం

రాజ్యసభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రాజభరణాల రద్దు సమస్యపై ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలిపేందుకు వచ్చే మార్చి నెల చివరివారంలో మాజీ సంస్థానాధీశుల సమావేశాన్ని జరపా మహారాజు ఏర్పాటు చేస్తున్నామని శ్రీ దావన్ నేడు రాజ్యసభలో ప్రకటించాడు.

మాజీ రాజాలతో రాయబారాల పరిశీలన ఎంతవరకు వచ్చాయని నేను సభలో పలువురు సభ్యులు ప్రశ్నించారు.

ప్రభుత్వం అభిప్రాయాలతో సంస్థానాధీశులు ఏకీభవిస్తున్నారా అన్న ప్రశ్నకు సమాధానంగా ఏకాభిప్రాయమే కుదిరితే తరచు సమావేశాలు ఏర్పాటు అవసరమేకుండదని ఆయన అన్నారు.

భరణాల రద్దులు ఒప్పుకోనట్లయితే వాటిపై పన్నులు వేయాలని శ్రీ ఎ. డి. మణి సూచించగా ఈ విషయం నిర్ణయించే సమయం ఇది కాదు అయన అన్నారు.

విజయవాడలో ప్రదర్శనలపై ఆంక్ష

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 14

ముందు అనుమతి పొందకుండ విజయవాడ మున్సిపల్ హద్దులలో ఎటువు, సమావేశాలు, ప్రదర్శనలు జరుపకూడదని మెగాఫోన్లు, లౌడ్ స్పీకర్లు వాడకూడదని విజయవాడ పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు నిన్న పోలీసు ఆజ్ఞ 5, నిబంధన 31 క్రింద ప్రకటన గావించాడు.

ఈ ఆంక్ష ఈ నెల 13 నుండి 29 తేదీ వరకు అమలులో ఉంటుంది.

రాష్ట్రంలోని పలుచోట్ల జరుగుతున్న అల్లరుల దృష్ట్యా ముందు జాగ్రత్తనిమిత్తం ఈ చర్య తీసుకొన్నారు.

సభలు, సమావేశాలు ప్రశాంతంగా జరగాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఇందుకు ప్రజలు సహకరించాలి. అని ఆయన అన్నారు.

హైదరాబాదులో ముక్కు, గొంతు ఆసుపత్రి

రాష్ట్ర ఆరోగ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 13

కేవలం ముక్కు, గొంతు చికిత్సల నిమిత్తం ఇక్కడి ప్రతాప్ గిరిజీ భవనంలో రాష్ట్ర ప్రభుత్వం నేడు ఒక ఆసుపత్రిని తెరచింది. దీనికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశాడు.

మనదేశంలో ఈ చికిత్సకు ప్రత్యేకంగా ఆసుపత్రిని తెరవడం ఇదే ప్రప్రథమం.

ఇందులో 50 మంది రోగులకు పడక సౌకర్యములు ఉన్నవి.

కమ్యూనిస్టుపార్టీ రాజకీయ తీర్మానం

(5 వ పేజీ తరువాయి)

లను సంఘటిత పరచడం ద్వారా, బెంగాల్, బీహార్ పంజాబ్‌లలో మధ్యంతర ఎన్నికలు జరిగించేందుకు కృషిచేయాలనే లక్ష్యాన్ని తీర్మానం పునరుద్ఘాటించింది. రద్దారా, కేంద్రంలో సైతం కాంగ్రెసుపార్టీ అధికారాన్ని కూల్చివేసి ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించటానికి అనువైన పరిస్థితులు ఏర్పడతాయని మహాసభ అభిప్రాయపడ్డది.

ఈ చర్చల అనంతరం వివాదాలు, ఉత్సాహపూరితహర్షధ్వానాల మధ్య పక్షపాత రాజకీయ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యక్రమానికి సవరణలు

ఆ పిమ్మట పార్టీ కార్యక్రమానికి సవరణలపై మహాసభ చర్చ ప్రారంభించింది.

ఇందుకు ఏర్పడిన కమిషన్‌కు డాక్టర్ అధికారి అధ్యక్షులుగా వ్యవహరించారు భూసంస్కరణ కమిషన్ చర్చలను నిర్వహించారు. మొత్తం 122 మంది ప్రతినిధులు, ప్రేక్షకులు చర్చలో పాల్గొన్నారు.

ఈ అంశంపై విస్తృత సమావేశం చర్చ సాగిస్తున్నది.

ఇతర తీర్మానాలు

తూర్పు పాకిస్తాన్ ప్రజానాయకుడైన మజీనింగ్‌ను విడుదల చేయాలని కోరుతూ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మద్రాసు జైళ్ళలో మగ్గుతున్న అరవలను మంది రైతు నాయకులను విడుదల చేయాలని కోరుతూ మరో తీర్మానం ఆమోదించింది.

వైద్య నియంత్రణ్యానికి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం జరుపుతున్న గ్రీక్ ప్రజానీకాన్ని అభినందిస్తూ మహాసభ మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఉథాంట్ ఫ్రాన్స్ ప్రయాణం

లండన్, ఫిబ్రవరి 13

వియత్నాం సమస్యపై ఉత్తర వియత్నాం దౌత్య వ్యవహర్తతో సంప్రదింపులు జరపడానికై బ్రాన్స్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఇక్కడ నుండి పారిస్ వెళ్తున్నారు.

14 వ తేదీ ఉదయం ఉథాంట్ పారిస్ బయలుదేరి వెళతారని ఉథాంట్ ప్రతినిధి చెప్పాడు.

బ్రాన్స్ వారన కార్యదర్శి ఉథాంట్ తన న్యూయార్క్ ప్రయాణాన్ని ఒక రోజు పాటు వాయిదా వేసుకొన్నారని, నేటి రాత్రి పైతం సంప్రదింపులు కొనసాగుతాయని ఉథాంట్ ప్రతినిధి ఒకరు నేటి రాత్రి చెప్పాడు. అయితే ఈ సంప్రదింపులు ఎవరితో జరుగుతాయో ఆయన చెప్పలేదు

బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో మరొక న్యూయం సమావేశంకూడా లేదని విల్సన్ ప్రతినిధి ఒకరు చెప్పాడు.

మాస్కోనుండి నిన్న ఇక్కడికి వచ్చిన ఉథాంట్ నేడక్కడ నుండి బయలుదేరి వెళ్ళవలసివుంది. కాని ఆయన తన ప్రయాణం వాయిదా వేసుకోవడంతో వియత్నాం యుద్ధం గురించి లండన్‌లో అదనంగా సంప్రదింపులు జరుపుతారని భావించడమైనది.

ఉథాంట్ ఎల్బ్రన్ మధ్య నేడు జరిగిన సంభాషణల్లో వియత్నాం సమస్య ప్రధానంగా చర్చించబడింది.

ఉథాంట్ ఇక 20 నిమిషాల్లో తాను బయలుదేరవలసివుండగా తన ప్రయాణాన్ని రద్దు చేసుకొన్నాడు. అప్పటికే ఆయన సాయుధ విమానాశ్రయానికి చేరివుంది ఆ సాయుధ విమానాశ్రయానికి ఆయన బస చేసివున్న హోటల్‌కు తిప్పి పంపాడు.

పారిస్‌లోని ఉత్తర వియత్నాం ప్రతినిధిబృందంతో ఉథాంట్ సంభాషణలు జరపవచ్చునని ఇక్కడి దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఫ్రాన్సులో ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌నే ఇతర మంత్రులు ఉథాంట్ కలుసుకుంటారా? అన్న విషయం ఇనమిత్తంగా తెలియరాలేదు.

ఉథాంట్ ప్రయాణం వాయిదా పడిందని తెలియగానే ఎత్తిన విలేకరులు హడావుడిని ఆయన బస చేసివున్న హోటల్‌కు పరుగెత్తారు. అప్పటికే ఉథాంట్ లండన్‌లోని ఉత్తర వియత్నాం ప్రాతినిధ్యాయి ఎన్‌గుయెన్-వాన్ సాయ్‌తో సంభాషణలు జరుపుతున్నారు. ఉత్తర వియత్నాం అధికార దౌత్య కార్యాలయం లండన్‌లోలేదు. నాలుగు గంటలపాటు ఉథాంట్ ఉత్తర వియత్నాం ప్రాతినిధ్యాయితో రెండుసార్లు సమావేశాలు జరిపినట్లు తెలుస్తున్నది.

శాంతి సంధానాల గురించి తన ప్రతిపాదనలు మరింత స్పష్టం చేయవలసిందిగా ధిల్లీలో ఉండగా ఉథాంట్ ఉత్తర వియత్నాం వారిని అడిగిన విషయం పాఠకులకు విదితమే. పారిస్‌లో ఉత్తర వియత్నాం ప్రతినిధిని ఉథాంట్ కలుసుకొన్నప్పుడు ఈ విషయమై మరింత సమాచారం లభించగలదని భావించడమైనది.

అమెరికా హానోయ్ మధ్య విభేదం స్వల్పమేనట

వియత్నాం సమస్యపై అమెరికా హానోయ్ మధ్య అభిప్రాయం నిజంగా చాలా స్వల్పమేనని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నేడక్కడ అన్నారు.

ఉథాంట్‌తో నిండు అనంతరం విల్సన్ కామన్స్ సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నాడు.

చర్చలు జరిగినవని విల్సన్ అన్నాడు.

"ప్రస్తుతం పూర్తవలసిన అభిప్రాయం చాలా స్వల్పమే. నిజంగా స్వల్పం. దురదృష్టవశాత్తు గత రెండు వారాలుగా జరుగుతున్నపోరాటం ఈ వంతెన దాటడానికి అందరికీ అత్యంత ఇబ్బంది తెచ్చిపెట్టింది" అని విల్సన్ అన్నాడు.

గత వారంలో తన వాషింగ్టన్ పర్యటన సందర్భంలో అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్‌తో తాను జరిపిన సంభాషణల గురించి సైతం విల్సన్ వివరించాడు.

ఫ్రెంచివర్గాల విస్మయం

పారిస్, ఫిబ్రవరి 13

వియత్నాం సమస్యపై చర్చలకు ఉథాంట్ పారిస్ బయలుదేరి రానున్నట్లు అందిన వార్త ఇక్కడ ఫ్రెంచి అధికార వర్గాలలో విస్మయం కలిగించింది.

ఉథాంట్ కార్యక్రమ వివరాలు తమకేమీ తెలియవని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పాడు

ఉథాంట్ పర్యటనలో అతనికి మార్పు వల్ల ఐ. రా. స వర్గాలు పైతం విస్మయం చెందుతున్నాయి.

బెంగుళూరులో హిందీ వ్యతిరేక ప్రదర్శనలు

బెంగుళూరు, ఫిబ్రవరి 14

బెంగుళూరులో జనసమూహ ప్రాంతంలో ఈ రోజు ఉదయం కొంత మంది విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు ఇస్తూ పదర్శన జరిపారు.

నగరంలో తిరిగి కలకలాలు తెరవటంతో విద్యార్థులు తిరిగి ఆందోళనకు యత్నిస్తున్నారని పోలీసులు అన్నారు.

బెంగాల్ గవర్నరు ధర్మవీరకు శాసనసభలో శృంగభంగం

(1వ పేజీ తరువాయి)

సంఘటన సభ్యులు వేదికపైకి ఎక్కి గవర్నరు స్పీకరు, చైర్మన్ స్థానాలను ఆక్రమించుకొన్నారు. గవర్నరు దొడ్డిదారిగుండా కాంగ్రెసు బెంచీల మధ్యలో నుండి లోపలికి ప్రవేశించవలసి వచ్చింది. గవర్నరు ధర్మవీర తన ఉపన్యాసాన్ని రెండు మాటలు చదవడం పారంభించాడో లేదో సభలో నల్లబెంచీలు, రెండవ సభ్యుల విమర్శలు, కాంగ్రెస్ సభ్యుల వస్త్రధ్వని అడ్డుపడ్డాయి. ఎవరికీ వినపడకుండా గారిలో కలిసిపోయింది.

రాజదండాన్ని పెట్టడానికి ఉపయోగించే తలగడను తీసుకొని కొంతమంది సభ్యులు గవర్నరును మోదారు. కాని అది గవర్నరు అంగరక్షకులను తగిలింది.

స్పీకర్ వేదికపై, బల్లలపై ఎగబడగా వున్న కుర్చీలూ, స్టూలు మొదలైన ప్రధాన మార్గాన్నుబట్టి బహిష్కరణకు సభ్యులు బంద్ చేశారు. ప్రధాన మార్గంలో బహిష్కరణకు చెందిన ముగ్గురు మహిళా సభ్యులు ద్వారానికి అడ్డంగా ఎదురుగ్రహించారు.

గవర్నరు ఒకటి రెండు మాటలు మాట్లాడి అక్కడ నిలబడలేక ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ కుర్చీ ప్రక్కనుండి కుర్చీపై నిలబడి తన అంగరక్షకులు, ఇతరుల సహాయంతో ఎడ్డ ప్రక్కన గేటుగుండా వారితోనూ.

స్పీకరు విజయకుమార్ బెర్మనాని, చైర్మన్ ప్రతిభ ధుందుభాగానే సమావేశం కొనసాగించలేకపోయారు. ఈ విధంగా బెంగాల్ శాసనసభ ఉదయం మూడు నిముషాల్లో ముగిసింది.

తరచుగా కాంగ్రెస్ సభ్యులు, అంగరక్షకులు కవచంగా నిలబడగా గవర్నర్ ఒకటి రెండు మాటలు మాత్రమే వ్రాతపూర్వకంగా చదివి సమావేశం నుండి వెళ్ళిపోయారు.

గవర్నర్ వెళ్ళగానే ఠాగానే బహిష్కరణకు గురైన సభ్యులు సభలోకి ప్రవేశించి తమ స్థానాలను ఆక్రమించుకొన్నారు. ఈ సమయంలో సభ్యులు ఒకరిపై ఒకరు పరుషంగా మాటలు విసురుకొన్నారు. కాంగ్రెస్ సభ్యులు మధ్యలోపుగా వారంతం అయ్యింది

ఆ తర్వాత ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగించాడు. గవర్నరు మాయిగా వచ్చే ద్వారం ఎదుటవారితో కిటకిటలాడుతూ నిండి వుండటంవల్ల, వేరే ద్వారం నుండి గవర్నరు శాసనసభ హాలులోకి ప్రవేశించి, ఆయన తన పదును నిర్వహించినట్లు తెలియజేశారు

స్పీకరు బెనర్జీ ప్రకటన

తాను శాసన మండలి, చైర్మన్ గవర్నరుకు గౌరవపూర్వక స్వాగతం యిచ్చినట్లు, తనతో గవర్నరు కరచాలనం చేసినట్లు స్పీకరు శ్రీ విజయకుమార్ బెనర్జీ పత్రికలవారికి చెప్పాడు. లాబీ గుండా వచ్చిన ముందుగా వెళ్ళి తూర్పు ముఖద్వారం వద్దకు వచ్చిందనీ అక్కడ కొంతమంది శాసన సభ్యులు గుమిగూడి వున్నారనీ ఆయన చెప్పాడు

ఈ లోగా తన వెనక గవర్నర్ లేరని అన్నాడు, తనకు తెలియకుండా. ఆయన మరో మార్గంగుండా హాలువైపు వెళుతున్నారనీ వెంటనే తాను ఆయనను అనుసరించినట్లు చెప్పాడు.

నేను గోడవద్దకు వెళ్ళేసరికి, స్పీకరు కుర్చీవద్ద, చేతివద్ద పట్టుకుని జరుగుతూంది అని చెప్పాడు. ఇంకా బెంచివద్ద తాను ఇంటరిగా నిలబడివున్నట్లు చెప్పాడు.

తాను ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించగా హఠాత్తుగా ఒక సభ్యుడు తనకు దెబ్బలు తగులుతాయనే వుద్దేశంతో అపుచేశాడు అన్నాడు. తర్వాత బయటికి రాగానే, చైర్మన్ కుర్చీలో కూర్చుని వున్నారనీ. తిరిగి లోపలకు వెళ్ళడానికి ప్రయత్నించగా వెనకవారినుండి గవర్నరు శాసనసభ విడిచిపెట్టి వెళ్ళిపోయారని చెప్పారని అన్నాడు.

తాను ఛైర్మన్ బెంచివద్దనే వున్నా గవర్నరు ఏమిచెప్పారో తనకు వినపడలేదనీ ఆయన మాటలు కూడా చూడలేదు అన్నాడు.

శాసనమండలి అధ్యక్షుని ప్రకటన

గవర్నరు అప్పుచేయబడిన వసంగంలోని జరుగకలదాడు. శాసనసభ చుట్టూ మూగిన ప్రజల్ని పోలీసులు లాఠీలు ప్రయోగించి చెదరగొట్టారు.

గవర్నరు ధర్మవీర ప్రసంగం

వర్తమాన సంవత్సరంలో పంటలు గత సంవత్సరం కంటె ఎప్పుడూ లేనంతలేనివి అంటుచేత ఆహార ధాన్యాల సమస్యకి కేంద్రంపైనే ఆధారపడవలసివుందని పశ్చిమబెంగాల్ గవర్నరు ధర్మవీర చెప్పాడు.

ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో ధర్మవీర ప్రసంగిస్తూ, గత సంవత్సరం సమస్యలు చేసినన్ని ఆహార ధాన్యాలు యీ సంవత్సరంమూడా కేంద్రం సమకూర్చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కొన్ని ప్రాంతాల్లో వర్షాభావం, మిగ్న పూర్ణిమలో వరదలవలన ఆశలు అడియాసలైనాయని అన్నాడు.

1963 జనవరి నుమారు లక్ష 20 వేల టన్నుల బియ్యం సేకరించడమైనదని రేపటి ప్రాంతాల్లో క్రమేణా కోటా హెచ్చించామని చెప్పారు. తమకు ఉన్న ఎరిమిక్కల్లో వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి ప్రాధాన్యం యివ్వబడుతుందని అన్నాడు. ప్రణాళికా సంఘంతో దర్శించి, వ్యాక్ ప్రణాళికలో ఇరిగేషన్ ఎనులను, వరదల నిరోధక కార్యక్రమాలకు ప్రాధాన్యం మిస్తామని అన్నాడు.

గవర్నరుకు గాయం

నేను శాసనసభలో గవర్నరు ధర్మవీరకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన సందర్భంగా ఆయనకు మీదపడ్డ రాయి గాయం తగిలినట్లు నేటి సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశాడు

ధర్మవీరా వెనక్కుపో" అంటూ నినాదాలు చేస్తూ, ప్రతిపక్షవారు శాసనసభలో నల్లబెంచీలు ప్రదర్శించారని అన్నాడు. గవర్నరు మాయిగా వచ్చే ద్వారం ఎదుటవారితో కిటకిటలాడుతూ నిండి వుండటంవల్ల, వేరే ద్వారం నుండి గవర్నరు శాసనసభ హాలులోకి ప్రవేశించి, ఆయన తన పదును నిర్వహించినట్లు తెలియజేశారు

స్పీకరు బెనర్జీ ప్రకటన

తాను శాసన మండలి, చైర్మన్ గవర్నరుకు గౌరవపూర్వక స్వాగతం యిచ్చినట్లు, తనతో గవర్నరు కరచాలనం చేసినట్లు స్పీకరు శ్రీ విజయకుమార్ బెనర్జీ పత్రికలవారికి చెప్పాడు. లాబీ గుండా వచ్చిన ముందుగా వెళ్ళి తూర్పు ముఖద్వారం వద్దకు వచ్చిందనీ అక్కడ కొంతమంది శాసన సభ్యులు గుమిగూడి వున్నారనీ ఆయన చెప్పాడు

ఈ లోగా తన వెనక గవర్నర్ లేరని అన్నాడు, తనకు తెలియకుండా. ఆయన మరో మార్గంగుండా హాలువైపు వెళుతున్నారనీ వెంటనే తాను ఆయనను అనుసరించినట్లు చెప్పాడు.

నేను గోడవద్దకు వెళ్ళేసరికి, స్పీకరు కుర్చీవద్ద, చేతివద్ద పట్టుకుని జరుగుతూంది అని చెప్పాడు. ఛైర్మన్ బెంచివద్ద తాను ఇంటరిగా నిలబడివున్నట్లు చెప్పాడు.

తాను ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించగా హఠాత్తుగా ఒక సభ్యుడు తనకు దెబ్బలు తగులుతాయనే వుద్దేశంతో అపుచేశాడు అన్నాడు. తర్వాత బయటికి రాగానే, చైర్మన్ కుర్చీలో కూర్చుని వున్నారనీ. తిరిగి లోపలకు వెళ్ళడానికి ప్రయత్నించగా వెనకవారినుండి గవర్నరు శాసనసభ విడిచిపెట్టి వెళ్ళిపోయారని చెప్పారని అన్నాడు.

తాను ఛైర్మన్ బెంచివద్దనే వున్నా గవర్నరు ఏమిచెప్పారో తనకు వినపడలేదనీ ఆయన మాటలు కూడా చూడలేదు అన్నాడు.

శాసనమండలి అధ్యక్షుని ప్రకటన

గవర్నరు అప్పుచేయబడిన వసంగంలోని

నెలల తరబడి వేతనాలు ముట్టని టీచర్ల దుస్థితి

శాసనసభలో పలువురి సభ్యుల ఆందోళన

హైదరాబాదు, ఫిబ్రవరి 14

రాష్ట్రంలోని పలువురు పంచాయితీ సమితులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నెలలతరబడి వేతనాలు ముట్టని దుస్థితిపట్ల తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తూ నేడు శాసనసభలో పలువురు సభ్యులు ప్రసంగించారు

ఈ సందర్భంగా తీసుకొని రాబడిన సవరణ తీర్మానంపై ప్రసంగిస్తూ వారు పై విధంగా పేర్కొన్నారు.

వేతనాల చెల్లింపును డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఎన్నిసార్లు ప్రతినిధి వర్గాలను పంపినా, దర్శనాలు జరిపినా ప్రభుత్వం ఈ సమస్యపట్ల వహిస్తున్నఉదాసీనత విస్మయ్యాన్నిచ్చిన సంగతి విరసంగా.

పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి దీనిని తప్పని సరిగా ఒప్పుకోవలసి వచ్చింది. శ్రీకాకుళం తదితర పంచాయితీ సమితులలో ఉపాధ్యాయుల వేతనాలపై ప్రభుత్వం ఖర్చు చేసిన ధనం మరెందుకో వినియోగించిన ఆరోపణ చేస్తాడు.

1963 జనవరి నుమారు లక్ష 20 వేల టన్నుల బియ్యం సేకరించడమైనదని రేపటి ప్రాంతాల్లో క్రమేణా కోటా హెచ్చించామని చెప్పారు. తమకు ఉన్న ఎరిమిక్కల్లో వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికి ప్రాధాన్యం యివ్వబడుతుందని అన్నాడు. ప్రణాళికా సంఘంతో దర్శించి, వ్యాక్ ప్రణాళికలో ఇరిగేషన్ ఎనులను, వరదల నిరోధక కార్యక్రమాలకు ప్రాధాన్యం మిస్తామని అన్నాడు.

గవర్నరుకు గాయం

నేను శాసనసభలో గవర్నరు ధర్మవీరకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన సందర్భంగా ఆయనకు మీదపడ్డ రాయి గాయం తగిలినట్లు నేటి సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశాడు

ధర్మవీరా వెనక్కుపో" అంటూ నినాదాలు చేస్తూ, ప్రతిపక్షవారు శాసనసభలో నల్లబెంచీలు ప్రదర్శించారని అన్నాడు. గవర్నరు మాయిగా వచ్చే ద్వారం ఎదుటవారితో కిటకిటలాడుతూ నిండి వుండటంవల్ల, వేరే ద్వారం నుండి గవర్నరు శాసనసభ హాలులోకి ప్రవేశించి, ఆయన తన పదును నిర్వహించినట్లు తెలియజేశారు

స్పీకరు బెనర్జీ ప్రకటన

తాను శాసన మండలి, చైర్మన్ గవర్నరుకు గౌరవపూర్వక స్వాగతం యిచ్చినట్లు, తనతో గవర్నరు కరచాలనం చేసినట్లు స్పీకరు శ్రీ విజయకుమార్ బెనర్జీ పత్రికలవారికి చెప్పాడు. లాబీ గుండా వచ్చిన ముందుగా వెళ్ళి తూర్పు ముఖద్వారం వద్దకు వచ్చిందనీ అక్కడ కొంతమంది శాసన సభ్యులు గుమిగూడి వున్నారనీ ఆయన చెప్పాడు

ఈ లోగా తన వెనక గవర్నర్ లేరని అన్నాడు, తనకు తెలియకుండా. ఆయన మరో మార్గంగుండా హాలువైపు వెళుతున్నారనీ వెంటనే తాను ఆయనను అనుసరించినట్లు చెప్పాడు.

నేను గోడవద్దకు వెళ్ళేసరికి, స్పీకరు కుర్చీవద్ద, చేతివద్ద పట్టుకుని జరుగుతూంది అని చెప్పాడు. ఛైర్మన్ బెంచివద్ద తాను ఇంటరిగా నిలబడివున్నట్లు చెప్పాడు.

తాను ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించగా హఠాత్తుగా ఒక సభ్యుడు తనకు దెబ్బలు తగులుతాయనే వుద్దేశంతో అపుచేశాడు అన్నాడు. తర్వాత బయటికి రాగానే, చైర్మన్ కుర్చీలో కూర్చుని వున్నారనీ. తిరిగి లోపలకు వెళ్ళడానికి ప్రయత్నించగా వెనకవారినుండి గవర్నరు శాసనసభ విడిచిపెట్టి వెళ్ళిపోయారని చెప్పారని అన్నాడు.

తాను ఛైర్మన్ బెంచివద్దనే వున్నా గవర్నరు ఏమిచెప్పారో తనకు వినపడలేదనీ ఆయన మాటలు కూడా చూడలేదు అన్నాడు.

శాసనమండలి అధ్యక్షుని ప్రకటన

గవర్నరు అప్పుచేయబడిన వసంగంలోని

సైగాన్‌కు 25 వేల సైనికులు

న్యూయార్క్, ఫిబ్రవరి 14

మరో 25 వేల మంది అమెరికా సైనికులను దక్షిణ వియత్నాంకు తరికించాలని సైగాన్‌లోని అమెరికా సైన్యాధిపతి జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ కోరుతున్నాడని అమెరికా పత్రిక "వాల్ స్ట్రీట్ జర్నల్" నిన్న వ్రాసింది

ప్రస్తుతం ఏడింతల వియత్నాంలో 6 లక్షల మంది అమెరికా సైనికులు వున్నారు. మరో 25 వేల మందిని అదనంగా తరలించడానికి అమెరికా ఇప్పటికే నిర్ణయించింది. ఈ సంఖ్యను ఈ సంవత్సరం జూన్ ఆఖరులోగా పంపాలని అమెరికా సైనిక శాఖ కోరుతూ భావించింది.

అయితే, దక్షిణ వియత్నాంలో అమెరికా, దాని కీలుబొమ్మ సైగాన్ ప్రభుత్వం నేడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల మూలంగా ఈ సేనను హఠాత్తుగా తరలిస్తున్నారని, బహుశా అమెరికా పదాతిదళం రిజర్వుపైనుండి నుండే ఈ 25 వేలమంది సైనికులను తరలిస్తారని ఈ పత్రిక రాసింది.

వ్యూహరీత్యా సంబంధ పరంగా అమెరికా తన వైమానికదళ, నౌకాదళ రిజర్వు బలగాలన్నింటినీ ఇదివరకే విరివిగా వినియోగించేసింది

యు. పి. సంయుక్త విధాయక్‌దళ్ కార్యదర్శి రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ కమిటీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శులు శ్రీ ఉగ్రసేన్, శ్రీ జగన్నాథ శాస్త్రి తమ పదవులకు రాజీనామాచేస్తారని ఎస్. ఎస్.పి నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ నేటిరాత్రి పత్రికలవారికి చెప్పారు.

ఇకనుండి సంయుక్త విధాయక్‌దళ్ సమావేశాలను యస్. యస్. పి బహిష్కరించాలని, సంయుక్త విధాయక్‌దళ్ పదవులకు పార్టీ సభ్యులు రాజీనామా యివ్వాలని, యస్. యస్. పి. కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది.

పార్టీ శాసనసభ్యులు బహిష్కరణకు కనీస కార్యక్రమం అనుసరించేందుకు ప్రయత్నించాలని అన్నాడు.

ఈ విషయమై స్వామి తిరిగి యస్. యస్. పి. బహిష్కరణకు మంత్రివర్గంలో చేరే ప్రసక్తిలేదని చెప్పాడు.

యస్. యస్. పి. పార్లమెంటరీ బోర్డునేడు సమావేశమయి బీహార్ పరిస్థితి గురించి సుదీర్ఘంగా చర్చలు జరిపింది.

నిరవధికంగా వాయిదా

(1 వ పేజీ తరువాయి)

మోహన్ మిశ్రా (కాం) పత్రికలవారికి చెప్పారు.

ఆ విషయం తనకు తెలియనదీ, నేనే నిలబడి వుంటే, ఆ తీర్మానాన్ని ఆయన ఎలా దదవగలరనీ, అంటేగా. స్పీకరు అనుమతి లేనిదే శాసనసభలో ఎవరూ మాట్లాడలేరనీ స్పీకరు బెనర్జీ వ్యాఖ్యానించాడు.

కూర్పు యూరప్ దేశాలకు మిరప కాయలను ఎగుమతిచేసే నిమిత్తం వాటిని తప్పనిసరిచే యం తాలను దిగుమతి చేసుకోనే విషయంప

విశాలాంధ్ర

1968, ఫిబ్రవరి 15 గురువారం

అదనపు శిస్తు వసూళ్ళకు నైతిక హక్కులేని ప్రభుత్వం

మొదటిసారికాదు, ఇది రెండవసారి :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1962లో చేసిన అదనపు భూమి శిస్తు చట్టం చెల్లనేరదని హైకోర్టు తీర్పు యిచ్చింది. అందుపై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెడితే ఆ కోర్టుకూడా వ్యతిరేక తీర్పే ఇచ్చింది.

గత్యంతరంలేక ఆంధ్ర ప్రభుత్వం తిరిగి 1967 లో భూమి శిస్తు హెచ్చింపు చట్టం అన్న పేరుతో పాత చట్టాన్నే కొద్ది మార్పులతో 1962 నుండి అమలులోకి వచ్చేటట్టు తిరిగి చేసింది

ఇప్పుడీ చట్టాన్ని పశ్చిమ గోదావరిజిల్లా పెదపాడు రైతాంగం సవాలుచేస్తూ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. అందుపై ఈ అదనపు రేట్లను ఆ గ్రామంలో వసూలు చేయరాదని హైకోర్టు స్టే యిచ్చింది.

ఆంధ్రప్రభుత్వం తెచ్చిన అదనపుశిస్తు చట్టానికి ప్రజాభిప్రాయమే కాదు; న్యాయస్థానాల అభిప్రాయంకూడా పూర్తిగా విరుద్ధంగా ఉంది. ప్రస్తుత చట్టంలో హెచ్చించిన విధంగా అదనపు శిస్తు వసూలు చేసే నైతిక హక్కును ప్రభుత్వం పోగొట్టుకొన్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు.

తాహతును బట్టి పన్ను విధించాలనే హేతుబద్ధమైన విధానాన్ని అవలంబించకపోవడమే ప్రభుత్వం అపజయపరంపర వెనుక గల అంతర్యం.

దేశం మొత్తంమీద ఏ రాష్ట్రంలోను పెంచనంత హెచ్చుగా- దాదాపు మూడురెట్లు హెచ్చుగా - ఆంధ్రప్రభుత్వం భూమిశిస్తులను పెంచింది చిన్న, పెద్ద రైతులమీద ఒకే రకంగా పన్నుభారం విధించే ప్రస్తుత అశాస్త్రీయ భూమిశిస్తు విధానాన్ని అనేక రాష్ట్రాలు సంస్కరించుతూంటే తద్విరుద్ధంగా ఆంధ్రప్రభుత్వం వ్యవహరించింది.

1967 లో చేసిన కొత్తచట్టంలో కళ్ళనీళ్ళు తుడవడానికి రు 10 లోపు మెట్టశిస్తు చెల్లించేవారిని మినహాయించామన్నారు. కాని లక్షలాదిగా ఉన్న జాయంటు పట్టాలు విడగొట్టుకుండా ఈ మినహాయింపువల్ల ఒరిగేదేమీలేదని తేలిపోయింది. కాగా, ఇదివరకు ఎన్నడూ లేని భారాన్ని, అసలే వెనుకబడి ఉన్న తెలంగాణాలోని చిన్న నీటివనరులు మాత్రమే గల రైతాంగంమీద మోపారు.

అందుచేతనే రాష్ట్రంలోని రైతాంగం, పలువురు కాంగ్రెసు వాదులతో సహా అన్ని రాజకీయపక్షాలవారు, 1967 భూమిశిస్తు హెచ్చింపు చట్టాన్ని వ్యతిరేకించారు. శాస్త్రీయమైన పద్ధతులలో భూమిశిస్తు విధానాన్ని సంస్కరించేవరకు ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఐక్యకంఠంతో చాటారు.

కాని ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని ఖాతరు చేయకుండా మొండివై ఖరితో, శాసనసభలో తమకు తగు బలం ఉన్నదికదా అని చట్టాన్ని ఆమోదింప చేసుకుంది.

పెదపాడు రైతులు రిట్ పిటీషన్‌తో తీగలాగితే డొంకంతా కదిలినట్లు ఈ చట్టం వ్యవహారమంతా ఇప్పుడు మళ్ళీ రచ్చకెక్కింది. పెదపాడు రైతులవలెనే ప్రతి గ్రామ రైతులు హైకోర్టు 'స్టే' తెచ్చుకొనడానికి ఉద్యుక్తులవడం తథ్యం. అందుచే అట్టి పరిస్థితి తేవద్దనీ, ఇందుపై హైకోర్టు తీర్పువచ్చేవరకు అదనపు శిస్తు వసూళ్ళను రాష్ట్ర మంతటా వాయిదావేయాలనీ శాసనసభలో ప్రతిపక్షాల వారందరూ ప్రభుత్వానికి హితవు చెప్పారు,

కాని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అందుకు సిద్ధంగా లేరు. అదనపు శిస్తు వసూళ్ళను నిలిపివేస్తే పరిపాలన సాగేదెట్లా అని ముఖ్యమంత్రి అతిఅమాయకునివలె నటిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక దుష్టవిధానాల ఫలితంగా రాష్ట్రంలో పరిపాలన ఏనాడో స్తంభించిపోయే పరిస్థితికి వచ్చింది. రాష్ట్రంలో, అభివృద్ధి కార్యకలాపాలన్నీ మూలపడిపోయాయి. ప్రాజెక్టుల పని నిలిచిపోయింది ఇంజనీయర్లు నడిరోడ్లమీదకు నెట్టివేయ బడుతున్నారు. పంతుళ్ళకు జీతాలు లేక మల మల మాడుతున్నారు.

ఇవన్నీ అదనపుభూమిశిస్తు రేట్లు వసూలుచేయకపోవడం వల్లనే కలిగాయా? ఏనిర్ణయం చేసినా, ఏదట్టం చేసినా, రాష్ట్రంలోని స్వార్థపర వర్గాలు, భూస్వాములు, మిల్లర్లు, కంట్రాక్టర్లు లాభపడటానికేతప్ప, రాష్ట్ర ఆర్థిక వనరులన్నిటిని వారికి ధారాదత్తం చేయడానికే తప్ప రాష్ట్ర శ్రేయస్సుకు చేసిందేమిటి? ప్రతిపక్షాలు సూచించిన ప్రత్యామ్నాయ ఆర్థికవనరుల సేకరణ పద్ధతులను ప్రభుత్వం ఎందుకు అవలంబించదు?

అందుచేత భూమిశిస్తు హెచ్చింపు చట్టాన్ని ఇప్పుడైనా ప్రభుత్వం ఉపసంహరించుకోవడం దాని స్థానంలో, గిట్టుబాటుగాని కమతాలను పన్నునుండి మినహాయిస్తూ, పై కమతాలపై వృద్ధి క్రమానుగతంగా పన్ను విధించే చట్టాన్ని తీసుకురావడం అన్ని విధాలా ఉచితం.

మంత్రుల గృహాలంకరణల ఖర్చు

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

కేంద్ర మంత్రులు తమ గృహాల అలంకరణంకోసం, వర్నిషింగుకోసం అధికంగా ఖర్చుపెట్టటాన్ని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు విమర్శించారు

దేశంలో ప్రజల జీవనస్థాయి దృష్ట్యా మంత్రులు పెడుతున్న ఖర్చు చాలా హెచ్చు అని వీరు విమర్శించారు.

ఫిబ్రవరి 25 న ప్రధాని కుమారుని వివాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జ్యేష్ఠ కుమారుడు శ్రీ రాజీవ్‌గాంధి వివాహం కుమారి సోనియామియానో (ఇటాలియన్)తో ఫిబ్రవరి 25 న ఢిల్లీలో జరుగుతుంది.

ప్రత్యేక వివాహ చట్టంక్రింద ప్రధాని ఇంటివద్ద వివాహం నమోదు చేయబడుతుంది

ప్రజాస్వామ్య పరిరక్షణకు తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ మహాసభ శపథం

శ్రామిక జనావళి హక్కుల రక్షణకు, కేంద్ర ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా సన్నద్ధం కమ్మని డి.యం.కె. వారికి శ్రీ భూపేష్ విజ్ఞప్తి

వెల్లూరు, ఫిబ్రవరి 12

9 వ తమిళనాడు కమ్యూనిస్టు సమితి మహాసభ జనవరి 27 నుండి 30 వ తారీఖువరకు నాలుగురోజులపాటు నెల్లూరులో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. రాష్ట్రం నలుమూలలనుండి తమిళ శ్రామిక జనావళి బిడ్డలైన విప్లవయోధులు 290 మంది ప్రతినిధులు, 70 మంది పరిశీలకులు యీ మహాసభలో పాల్గొన్నారు.

సమరశీలమైన నినాదాలమధ్య తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఒకరైన శ్రీ ఎ. యస్. కె. అయ్యంగార్ అరుణ పతాకం ఎగురవేశారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ యన్ కె. కృష్ణన్ మృతవీరుల స్థూపాన్ని ఆవిష్కరించడంతో ప్రతినిధులంతా భక్తిప్రపత్తులతో స్థూపంవద్ద గులాబీ పుష్పగుచ్ఛాలు సమర్పించి జోహారుచెప్పారు

ప్రారంభ సమావేశానికి శ్రీ కె. టి. కె. తంగమణి అధ్యక్షత వహించారు. కొనన సభ్యుడు శ్రీ వి.సుబ్బయ్య స్వాగతోపన్యాసం గావించారు.

విశాలమైన ప్రాతినిధిక సభ ప్రవేశపెట్టిన ఆరవంతర్జాతీయ నిర్మించాల్సిన ఆవశ్యకతను శ్రీ సుబ్బయ్య నొక్కి చెబుతూ, యీ కర్తవ్య నిర్వహణకు ప్రతినిధులంతా కార్యోన్ముఖులు కావాలని ఉద్ఘాటించాడు.

జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ ఎన్. కె. కృష్ణన్ రిపోర్టు యిచ్చారు.

శ్రీ యం. కళ్యాణసుందరం రాజకీయ నివేదిక మహాసభలో ప్రవేశపెట్టారు. రాజకీయ నివేదికపై దాదాపు వందమంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొంటూ ప్రవేశపెట్టిన సవరణలతోపాటు రాజకీయ నివేదికను ఏకగ్రీవంగా మహాసభ ఆమోదించింది.

రాజకీయ నివేదికను మహాసభ ఆమోదించిన పిదప పతిపిదులు రెండు తమిళనాడ్‌గా విడిపోయి భాషాసమస్య - ప్రజాపక్షపు బాలో పార్టీ పనివిధానం పాత్ర గురించి సుదీర్ఘంగా చర్చించారు.

కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ఆనవసరంగా జోక్యం చేసుకొంటున్నదని మహాసభ అభిప్రాయపడుతూ, బెంగాల్, కేరళ ప్రజాపోరాటాలతో సంఘీభావం ప్రకటిస్తూ మహాసభ కడకు తీర్మానం చేసింది.

దేశంలో ఏర్పడ్డ ఆర్థికసంక్షోభాన్ని సామ్రాజ్యవాదానికంతా లోనవేటందుకు దోపిడీదారులు చేస్తున్న కుటిల యత్నాలను ఎదుర్కొనాలని కూడా మహాసభ నిశ్చయించింది. ఈ కర్తవ్యాలు పరిపూర్తి చేయుటకు పార్టీని బలోపేతం, పటిష్టపరచడం చేయాలని కూడా మహాసభ శపథం తీసుకున్నది.

కేంద్ర పార్టీ మహాసభకుహాజరై కొట్టాయం నుండి వచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా మహాసభలో ప్రసంగించి, ప్రతినిధులను ఉత్తేజపర్చారు.

కేరళ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు, కేరళ వ్యవసాయశాఖా మంత్రి శ్రీ యం. యన్. గోవిందన్‌నాయర్ ఆదివారోజున మహాసభలో ప్రసంగించారు.

101 మంది సభ్యులతో నూతన రాష్ట్ర సమితిని మహాసభ ఎన్నుకొన్నది. శ్రీ యం. కళ్యాణసుందరం రాష్ట్ర పార్టీ సమితి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

జనవరి 30 వ తారీఖు మహాసభ ఆఖరు రోజున వేలాది మంది బహిరంగమైన పురవీధులగుండా సాగి బహిరంగసభ జరిగే మైదానం చేరింది.

బహిరంగసభకు శ్రీ యం. కళ్యాణసుందరం అధ్యక్షత వహించారు యీ బహిరంగసభ కె. దాలందాయుదం; కె టి కె. తంగమణి; భూపేష్ గుప్తా; యం. యన్. గోవిందన్‌నాయర్ తదితరులు ప్రసంగించారు. అనారోగ్యంగా వున్నా శ్రీ మనలి కందస్వామి కూడా కొన్ని నిముషాలు యీ సభలో ప్రసంగించారు.

"బెంగాల్ తర్వాత కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం చూపు కేరళమీద పడింది అయితే కాంగ్రెసు నేడున్న దిశలవస్థలో ఏకకాలంలో బెంగాల్‌లో పాగుకున్న పోరాటాన్ని రెండుమోర్చా ఎదుర్కోలేని స్థితిలో వుందని శ్రీ యం. యన్. గోవిందనాయర్ తన వ్యాఖ్యానంలో చెబుతూ, ఒకవేళ కాంగ్రెసు వారు ఇందుకు సిద్ధమైతే అందుకు తగిన ప్రతిఫలం అనుభవించక తప్పదని హర్షధ్వానాలమధ్య తన ప్రసంగాన్ని ముగించారు.

భూపేష్‌గుప్తా తన ప్రసంగంలో గత 8 సంవత్సరాల చరిత్రం కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో యావత్దేశకారాగార శిక్షపొందైలలోవున్న నల్గురు కిసాన్‌సభ నాయకులను విడుదల చేయాల్సినదిగా రాష్ట్ర డి. ఎం. కె ప్రభుత్వాన్ని కోరారు. శ్రామిక జనావళి హక్కుల కొరకు ప్రజాస్వామ్యాన్ని బలపరిచేస్తున్న కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ముందుకు రావాల్సినదిగా డి. ఎం. కె. ప్రభుత్వానికి శ్రీ భూపేష్‌గుప్తా విజ్ఞప్తి చేశారు.

మిజో ప్రాంతంలో నల్గురి హత్య

సాయుధ దుండగులచే

అగర్తలా, ఫిబ్రవరి 12

ఇక్కడకు 136 మైళ్ళదూరంలో జాంపూతి పర్వత పాదంవద్ద మిజోఖండే ప్రాంతంలో ఫిబ్రవరి 9 వ తేదీ రాత్రి ఒక గ్రామంపై కొందరు సాయుధ దుండగులు దాడి జరిపిన సందర్భంగా నలుగురు వ్యక్తులు మరణించారని తెలుస్తోంది.

కొండజాతివారిలో తీవ్రవాదులైన ఈ దుండగులు ధాన్యం విత్తనాన్ని 11 గృహాలకు నిప్పంటించారు

కాందిశీకులైన ఆ గ్రామీణులను ఫిబ్రవరి 25 లోగా గ్రామాన్ని విడిచిపెట్టి పోవలసిందిగా ఆ దుండగులు బెదిరించారని తెలుస్తూంది

త్రిపుర చీఫ్ కమిషనర్ ఆ ప్రాంతంలో నిన్న పర్యటించారు.

కాంతనపూర్‌కు 8 మైళ్ళ దూరంలో వున్న ఒక వంతెనను కూల్చివేసేందుకు నిన్న ఆ దుండగులు వ్యర్థ యత్నంగావించారని అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

గౌహతి కల్లోలాలపై దర్యాప్తుకు చావన్ తిరస్కృతి

లోక్‌సభలో జివాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

గౌహతి కల్లోలంపై దర్యాప్తుకు అన్ని పార్టీలతో పార్లమెంటరీ కమిటీని నియమించాలన్న డిమాండ్‌ను హోం మంత్రి చావన్ నేడు లోక్‌సభలో తిరస్కరించారు

ఇటువంటి కమిటీని నియమించుట అగ్నికి ఆజ్యంపోయడమేకాగలదనిచెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవంనాడు తమవరి గౌహతిలో జరిగిన కల్లోలాలను జాతీయ దృక్పథంతోనే చూడాలిగాని వేర్పాటు దృష్టితో చూడరాదని ఆయన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. అస్సాం, అస్సాంయేతర ప్రజలమధ్య సంబంధాలను పునరుద్ధరించుటయే ప్రధానమైన సమస్య అన్నారు.

గౌహతి పుటనంపై లోక్‌సభలో నవివరమైన ప్రకటన చేసిన అనంతరం శ్రీ డి. ఎన్. పటోడియా తదితరుల సావధాన తీర్మానానికి జవాబుగా ఈ విషయాన్ని చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రి దర్యాప్తు బృందాలను నెలకొల్పారని, ఆ పుటనల రోజు శాంతి భద్రతల బాధ్యతలను నిర్వహించిన అధికారులు బదిలీచేయ బడ్డారని తెలిపారు.

రిపబ్లిక్ దినోత్సవంనాటి పుటనలకు గురైన వారికి పునరావాసం కల్పించడం ప్రాథమికమైనదని, వారిలో విశ్వాసాన్ని పునరుద్ధరించాలన్నారు.

ఆ పుటనలు ప్రాంతీయ తత్వాన్ని ప్రదర్శించినవని, అస్సాం యేతరుల గృహాలు, ఆస్తులు ధ్వంసం చేయబడినాయని తెలిపారు

ఆటువంటి హింసాయుత చర్యలను అణచివేయడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకొనడానికి, శాంతి పొడుచు ఎక్కడ వుంటున్నప్పటికి వారు తమ జీవితాన్ని శాంతియుతంగా కొనసాగించడానికి, వారికి భద్రత కలిగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందాని ఆయన సభకు హామీ యిచ్చారు.

కొన్ని ప్రాంతాలలో జాతీయ పతాకాలను దించివేసిన విషయాన్ని చావన్ వివరిస్తుండగా సభ్యులు "అవమానం. "అవమానం" అని అరిచారు. శ్రీ లచిత్ సేన విషయాన్ని హోం మంత్రి పేర్కొన్నప్పుడు మహారాష్ట్రలోని శివసేన విషయాన్ని ప్రతిపక్ష సభ్యుడొకడు ప్రస్తావించాడు.

వాటికి జాతీయ పరిష్కారాన్ని సాధించడానికి తాను తీవ్రంగా ఆలోచిస్తున్నామని చెప్పాడు.

అస్సాం పునర్వ్యవస్థీకరణ విషయమై బోర్డాలో ప్రధాని పేర్కొన్న కొన్ని అంశాలను విరసగా జనవరి 24న పూర్తి హర్తాళ్‌కు అఖిల అస్సాం విద్యార్థి యూనియన్ పిలుపిచ్చింది, హర్తాళ్‌ను జయప్రదమొనర్చినందుకు ప్రజలను అభినందిస్తూ అదే సమావేశంలో రిపబ్లిక్ దినోత్సవాలను బహిష్కరించాలని విద్యార్థులు నిర్ణయించారు. జనవరి 26 ఉదయం విద్యార్థులు రోడ్డుమీద నిలబడి పెరేడ్ గ్రౌండ్‌కు వెళ్ళే పౌరులను నిలువరించారు. అధికారుల సమక్షంలో పబ్లిక్ దినోత్సవం జరిగింది, పెరేడ్ అనంతరం విద్యార్థులు పట్టణంలోని కొన్ని జాతీయ పతాకాలను దించివేశారు. అనంతరం బూబీలను, గృహ దహనాలకు దిగారని దానన్ తన వ్యవక్తలో పేర్కొన్నాడు.

అనేక వాహనాలు, దుకాణాలు, పారిశ్రామిక సంస్థలు, పెట్రోలు బంకులు దగ్ధం చేయబడినవి, మధ్యాహ్నం అనంతరం కర్ఫ్యూ విధింపబడింది. అగ్ని మాపకదళాలు పని చేశాయి. జనవరి 27 వ కూడా గౌహతి శివార్లలో కొన్ని పుటనలు జరిగాయని చెప్పారు.

అస్సాంయేతర ప్రజలకు పూర్తి భద్రత కల్పించబడని జనవరి 31న తర్వాతనే తాను రాష్ట్ర ప్రభుత్వాధినాయకులతోనాసంప్రదించానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి సహాయం అందజేస్తున్నదన్నారు.

దర్యాప్తు విధానములు అనుసరించబడుతాయని శ్రీమతి చాందాకు హోం మంత్రి హామీయిచ్చారు.

కేంద్ర రాష్ట్రాల సంబంధాలబిల్లు

15 న రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

కేంద్ర-రాష్ట్ర సంబంధాలను గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భాదంద్ర మీనన్ ప్రతిపాదించిన అధికార తీర్మానంపై రాజ్యసభ ఈ నెల 15 వ తేదీన చర్చిస్తుంది.

రాష్ట్రాల స్వయం నిర్ణయాధికారానికి గానీ, ఆ రాష్ట్రంలో ఎర్పడి వున్న సుస్థిర మైన ప్రజాస్వామిక ప్రభుత్వాలను కూలద్రోయటానికి గానీ కేంద్రం తన అధికారాలను ఉపయోగించరాదని ఈ బిల్లు ఆదేశిస్తుంది.

చేనేత కార్మికులకు యిళ్లపన్ను రద్దుకై అభ్యర్థన

ఆర్యా!

మా గ్రామంలో సుమారు 2 వేల మంది చేనేత పారిశ్రామికులు నివశించుచున్నారు. ఈ వంశపారంపర్యం చేనేత పరిశ్రమ చాలా సంకట పరిస్థితులలో ఉన్నది. ఎందుచేత నంటే ప్రభుత్వమువారిచ్చే రిబేటు లేక పోవుట కారణంగా పనుకు విదురల కాక చాలా ఇబ్బందులకు గురికావలసి వచ్చుచున్నది నూలు, రంగుల రేట్లు చుక్కలందుతున్నాయి. దాని కారణంగా, ఏ రకం వేద్దామన్నప్పటికి గిట్టుబాటు కావడంలేదు.

పరిశ్రమ, పారిశ్రామికుడు ఇటువంటి నిశ్చల పరిస్థితులలో వుండగా గోడచుట్టుపై రోకటిపోటన్నట్లుగా గ్రామ పంచాయితీవాడు ఇళ్ళ పన్నులకోసరం వత్తిడిచేయుచున్నాడు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, విలేజిగైడు, పోలీసు జవాను, తదితర పంచాయతీ సిబ్బంది పారిశ్రామిక పేటలలోనికి వచ్చి, ఈ సంవత్సరం పైసలు లేదు తొందరగా పన్నులు కట్టాలి, లేకపోతే మీ మీద కేసులు పెడతాం. లేక మీ యిల్లు వేలంవేయిస్తామని బెదిరించి, భయపెట్టి పన్నులు వసూలు చేయుచున్నారు. కొంతమంది ఇళ్ళల్లో చీరలుకూడా పట్టుకుపోయారు. తదుపరి ఆపాములు పన్నులకట్టి చీరలు విడిపించుకు తెచ్చుకున్న ఉదంతాలుకూడా జరిగినవి.

గతంలో పరిశ్రమ ఆర్థికంగా కొంత మెరుగుగా ఉన్న రోజులలోనే వీరికి ఇళ్ళ పన్నులు తీసివేయడం జరిగినది. కాని యిప్పుడు పారిశ్రామికులు దిన వస్తులతో కాలం వెళ్ళబుచ్చుతున్నప్పటికి ప్రభుత్వమువారు పారిశ్రామికులు పట్ల ఏవిధమైన శ్రద్ధ చూపకపోగా తీసివేసిన పన్నును తిరిగి విధించారు.

కాబట్టి ప్రభుత్వమువారు చేనేత పారిశ్రామికుల పట్ల అభిమానముంచి, స్వర్ణకారులకు టుంబాలకు ఇళ్ళ పన్నులు మినహాయించినట్లే మా పారిశ్రామిక కుటుంబాలకు కూడా ఇళ్ళ పన్నులు రద్దుచేసి, పరిశ్రమకు తగిన ఆర్థిక సహాయాన్ని సత్వరమే అందించి, పరిశ్రమను పునరుద్ధరించుటకు పూనుకోకపోతే పోయినపో ఖరీదు పరిశ్రమలకు వెన్నుముక లాంటి మా చేనేత పరిశ్రమ నామరూపాలు లేకుండా పోవును.

ఇట్లు

మునుకోటి వీరాజు,

చేనేత సహకార సంఘ మాజీ ప్రెసిడెంటు,

అంగర, తూ॥గో॥ జిల్లా

శ్రీకాకుళం జిల్లా టీచర్సు గిల్డు ఎన్నికలు

శ్రీకాకుళం ఫిబ్రవరి 1

ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్ ఆనుబంధ సంస్థమైన శ్రీకాకుళం జిల్లా టీచర్సుగిల్డు ఎన్నికలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా హైస్కూళ్ళనుండి 13 మంది మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 13 మంది ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. జిల్లా టీచర్సుగిల్డు సభ్యత్వం 2 800. ఈ ఎన్నికల్లో జిల్లా గిల్డు అధ్యక్షులుగా అమరావతి జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన శ్రీ జగన్నాథరావు, కార్యదర్శిగా పాలకొండ జిల్లాపరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ యు ఎస్. దాస్ ఎన్నికైనారు.

విజయనగరం, బిస్కట్ ఎంప్లాయిస్ కార్మిక విజయం

విజయనగరం, ఫిబ్రవరి 13

విజయనగరం హిందూ మాతా ఎంప్లాయిస్ అండ్ బిస్కట్ పద్కు కార్మికులకు వేతనాలు పెంచాలని పండుగ కలవుడు కావాలని, యూనియన్ చేసిన ఆందోళన ఫలితంగా ఈనెల 9 వ తేదీన విజయనగరం లేబరు ఇన్‌స్పెక్టరు, జిల్లా లేబరు ఆఫీసరు యూనియన్ నాయకులతోను, యాజమానులతోను సంప్రతించి అనంతరం 1968 జనవరి 1 నుండి ప్రస్తుతం ఇస్తున్న జీతాలపైన మేస్త్రీ, అసిస్టెంటు మేస్త్రీలకు 10 రూపాయలున్నూ మిగిలిన ఎనివారికి 5 రూపాయలున్నూ జీతాలు పెంచుటకు అంగీకారం కుదిరింది.

సంవత్సరంలో 10 రోజుల పండుగ కలవుడు కార్మికులు కోరినరోజులలో ఇచ్చుటకు అంగీకరించి ఎగ్రిమెంటు చేసుకోవడమైనది. "బిస్కట్ అండ్ ఎన్వలప్‌మెంటు వర్కర్సు యూనియన్" అధ్యక్షులు శ్రీ డి. మృత్యుంజయరావు కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు యజమాని శ్రీ పి రమణజీరావు ఎగ్రిమెంటుపైన సంతకాలు చేశారు. (పి. వి)

విజయవాడలో వాలీబాల్ టోర్నమెంటు

మార్చి 1, 2 తేదీలలో

విజయవాడ, ఫిబ్రవరి 11

1968 మార్చి 1 2. 3 తేదీలలో విజయవాడ స్టేట్ గెస్ట్‌హౌసు ఎదుటి ఆవరణలో వాలీబాల్ టోర్నమెంట్సు నిర్వహించబడును. పోటీలలో పాల్గొనేవారు ఫిబ్రవరి 25 వ తేదీ లోపల టీముల వివరాలు పంపవలెను. లోన వసతులు కల్పించబడును. యితర వివరములకు సూరారెడ్డి సత్యనారాయణ. (టోర్నమెంటు ఆర్గనైజరు). డోర్నకల్‌రోడ్ సూర్యారావు పేట, విజయవాడ. అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

జాన్సన్ యుద్ధోన్మాదం

తమ విశ్వాసాల్ని కత్తితో సంరక్షించుకుంటామని ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 12

'ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటనలను ఎదుర్కొ టామనీ, వారికి తాము లొంగిపోమనీ' అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన యుద్ధోన్మాదాన్ని బయటపెట్టుకున్నాడు.

తాము తమ విశ్వాసాలను ఒక్కొక్కప్పుడు కత్తితోనే కాపాడుకోవాలనీ, లింకన్ అలాగేచేశారనీ జాన్సన్ లింకన్ జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తూ అన్నాడు.

వియత్నాం యుద్ధపరిష్కారానికి సంబంధించిన సంసిద్ధతనెరయజేస్తూ, తాను జాన్ అంబోనియో పాయ్యల ప్రతబేదానని, హనోయ్ ఇవ్వజూపిన సమాధానం అల్లా, ఎక్కడ, ఎప్పుడు దర్యాప్రారంభించడమూ అనే అంశం పైననేనని అమెరికా అధ్యక్షభవనానికి వచ్చిన కథనాల సంపాదకబృందానికి జాన్సన్ చెప్పాడు.

వియత్నాం నూతన సంవత్సర కాల్పుల విరమణను కమ్యూనిస్టులు ఉల్లంఘించిన మోసం చేశారని జాన్సన్ అన్నాడు.

వేలాది అమెరికన్లు, సైగాన్ కీలుబొమ్మ సైనికులు చనిపోయారని అన్నాడు.

"రేపు వారిని మేం ఎదుర్కొంటాం. వారికి లొంగిపోం" అని జాన్సన్ బెదిరించాడు.

యు పి., బీహార్ సరిహద్దుల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య సరిహద్దులను పునర్వ్యవస్థీకరిస్తూ ఒకబిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది.

ఈ సమస్యపై 1961లో ప్రధానమంత్రిచే మధ్యవర్తిగా నియమింపబడిన శ్రీ సి. ఎమ్ త్రివేదీ సిఫారసుల కనుగుణంగా ఈ బిల్లు రూపొందింపబడింది,

ఈ బిల్లు ప్రకారం రెండు రాష్ట్రాలమధ్య బాలియా, పాప్రాహాడ్, సంగ్ జిల్లాలో సరిహద్దు మార్పులు జరుగుతాయి.

రాష్ట్రాల మధ్యగల సరిహద్దు తగాదాలను పరిష్కరించడం కోసం ఒక శాశ్వత సరిహద్దు సంఘాన్ని నియమించాలని కొంత మంది సభ్యులు సూచించారు.

సరిహద్దు వివాదాలను సహృదయంతో పరిష్కరించుకున్న బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలను దేశీయ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ సుకా అభినందించారు.

బీహార్ గవర్నర్ చర్య

విమర్శిస్తూ రాజ్యసభలో తీర్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

శ్రీ బి. పి. మండల్ నాయకత్వాన మంత్రివర్గాన్ని యేర్పాటు చేసిన బీహార్ గవర్నర్ చర్యకు అనుమతి నిరాకరించాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు కొందరు ప్రతిపాదించిన తీర్మానాన్ని తర్వాతకై రాజ్యసభ అధ్యక్షుడు అనుమతి యిచ్చారు.

ఈ తీర్మానాన్ని పి. యస్. పి. సభ్యుడు శ్రీ బంకాబిహారీ, యస్. యస్. పి. సభ్యుడు రాజ్‌నారాయణ, తదితరులు ప్రతిపాదిస్తూ గవర్నర్ రాజ్యాంగసూత్రాలను అధికారాన్ని ఉల్లంఘించారని విమర్శించారు.

బీహార్ పరిణామాలదృష్ట్యా భవిష్యత్తులో శాసనసభ్యుణ్ణి మాత్రమే ముఖ్యమంత్రిగా వుండేటట్లు గట్టి సాంప్రదాయాన్ని యేర్పాటు చేయాలని సూచించే మరో తీర్మానాన్ని సభాధ్యక్షుడు అనుమతించాడు. ఈ తీర్మానాన్ని నామినేటెడ్ సభ్యుడు ఎం. ఎన్. కౌల్ ప్రతిపాదించాడు.

కార్మిక వ్యవహారాల జాతీయ కమిషన్

69 మార్చికి పూర్తికాగలదని అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

కార్మిక వ్యవహారాల జాతీయ కమిషన్ నివేదిక 1969 మార్చి చివరకు ప్రభుత్వానికి అందచేస్తుందని ఆ కమిషన్ అధ్యక్షులు డా॥ పి. బి. గజేంద్ర గాడ్కర్ నేడు చెప్పారు.

ఆయన నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ తమ కమిటీ కార్యక్రమం అనుకొన్న ప్రకారం సాగుతున్నదనే, ఈ సంవత్సరం చివరకు ముసాయిదా తయారు అవుతుందనీ చెప్పారు.

మార్చి 19 శాసన సభకు కూలిదండు

కార్యకర్తలు సన్నద్ధం కావాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపు

విజయవాడ, ఫిబ్రవరి 13

వ్యవసాయకూలీల జీవన పరిస్థితులు మెరుగుపడేందుకు, బంజరుభూములకు పట్టాలు యివ్వాలని. యిండ్లస్థలాలు కేటాయించాలని ఇంకా పట్టి సమస్యలపై రాష్ట్ర వ్యవసాయకూలీ సంఘం ఆధ్వర్యాన మార్చి 19 వ తారీఖు శాసనసభకు కూలిదండు నడుపుతారు.

ప్రదేశ్ వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం ఏలూరులో పార్టీ మహాసభ సందర్భంలో సమావేశమై శాసనసభకు కూలిదండును మార్చి 19 వ తారీఖున నడపాలని నిశ్చయించింది.

ఇంతవరకు రాష్ట్రంలో జరిగిన కూలిదండు కార్యక్రమాన్ని యీ సమావేశం సమీక్షించింది. ఆయా జిల్లాలలో జరిగిన కృషిని గురించి - వివిధ జిల్లాలనుండివచ్చిన కార్యవర్గ సభ్యులు రిపోర్టు యిచ్చారు.

మార్చి 19 వ తారీఖున శాసనసభకు కూలిదండు నడపాలని యీ సమావేశంలో నిర్ణయించారు. యీ లోపలఅన్ని జిల్లాలలో సంతకాలు సేకరించుట; సంఘ సభ్యత్వం చేర్పించుట మొదలగు కార్యక్

రేడియో

శుక్రవారం ఫిబ్రవరి 16
శక 1889 * మాఘ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. శుభోదయం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. మహిషాసుర మర్దని స్తోత్రం: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 బజారు ధరలు: 6.55 విరామసంగీతం: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 వింజమూరి లక్ష్మి - గాత్రం: 8.00 అం. వా. 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

11.45 ప్రాథమిక, వ్రతశాలలకు - కేంద్రములో పరిపాలనా విధానము - ప్రసంగము: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 'వనితా వాణి'. స్త్రీల కార్యక్రమం: 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతము: 2.10 హై. రిలే: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం - ఎమ్. ఎస్. రామారావు: 6.30 చిత్ర తరంగిణి - ఫిల్మ్ సంగీతం: 6.45 వెలుగు బాట: 7.00 తె. వా: 7.15 వంట సీమలు - గ్రామీణ రేడియో గోష్ఠి: 7.45 హై. రిలే: 8.00 సాహిత్య కార్యక్రమం: 8.30 వింజమూరి లక్ష్మి - గాత్రం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 ది. పాండురంగరాజు - వయోలిన్: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం. మంగళధ్వని. కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గము: 7.40 విరామ సంగీతము: 7.45 సూక్తిముక్తావళి: 7.50 బజారు ధరలు: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

11.45 విజయవాడ వలె: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వి. రిలే: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - గానసుధ: 2.10 ఉన్నత పాఠశాలలకు - ఇంగ్లీషు పాఠము - 8 వ తరగతికి: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ (హైదరాబాదు - కడపల మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగు బాట: 7.30 పరిణయ చిత్రం: 7.45 క్రాంతి పథం: 8.00 సాహిత్యనందిని. నవీన నాటక రచనా రీతులు - ప్రసంగము. 8.30 చిత్ర సీమ: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 విజయవాడ వలె: 10.30 అం: వా: 10.35 హిం. వా: 10.40 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తం.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.55 నుండి రా॥ 11.40 వరకు శనివారములు మాత్రం

సా॥ 5.55 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.55 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 పద్మా గోపాలే: 2.10 అం. వా: 2.20 సుగమ సంగీత్: 2.30 శైలజా మహాబలేశ్వర్ కర్ - ఇయాల్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 పాశ్చాత్య సంగీతం: 8.30 శంకరరావు - సితార్: 9.00 చిత్ర పథ్ సే: 9.15 ఇ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం. మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలి గీతం: 7.30 ఇతైకోవై - తురయూర్ రాజగోపాల శర్మ. ఆర్. శుభంతల: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.01 విరామ సంగీతము: 2.10 పాఠశాలకు. తమిళం: 2.40 పాఠశాలకు ప్రశ్నావళి. 3.00 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలో సై)

సా॥ 5.30 నుండి 6.05 వరకు

60.98 మీటర్లు సై గూడా

సాయంత్రము 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయశైలిదిగిళ్: 6.30 పద్య పఠనము - హరిశ్చంద్ర నుండి వి. వి. రంగారావు: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 చిత్ర గానం: 8.00 ధారాపురం సుందరరాజన్ - గాత్రం: 8.30 ఈ మానవ పాట: 8.45 విరామ సంగీతం: 8.50 ఈ రోజు ప్రాముఖ్యము: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కరువు రక్కసి కోరల మధ్య అల్లాడిపోతున్న దీనుల దుస్థితి

హిందూపురం తా॥లో సత్వరసహాయాలకై తాలూకా కమ్యూనిస్టుసమితి డిమాండ్

హిందూపురం, ఫిబ్రవరి 12

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఇటీవల అనంతపురం జిల్లాలో పర్యటిస్తూ హిందూపురం వచ్చిన సందర్భములో హిందూపురం కమ్యూనిస్టు సమితి తాలూకాలో భయంకరమైన స్వరూపం తీసుకొని వున్న కరవు పరిస్థితిపై మెమొరాండం సమర్పించింది. ఆ మెమొరాండంలో యిలా వుంది

మా తాలూకా యిదివరకెన్నడు లేనంతటి కరువు కాటకాలకు గురియై మధ్యతరగతి రైతుకూలీ ప్రజానీకము ఆహార కొరతతోనూ కనీసము నీళ్ళుకూడా కొన్ని స్థలాలలో కరువై పోయి దొరకని అతిదుర్నీయమైన స్థితికి దిగజారిపోతున్నారనే వాస్తవాన్ని తమ దృష్టికి తెస్తున్నాం.

ఈ సంవత్సరం సకాలానికి వర్షాలు లేకపోవడం ఆటువుంచి చెరువులో కనీస నీటినుకూడా నీరు లేక తాలూకాలోని మొత్తం చెరువుల నీటినూ వారినాయి తద్వారా బావులలో నీరుకూడా తగ్గిపోయినాయి. నీటి రంతో చెరువుల, బావుల్లోకింద భూములున్నవంటలు చెడిపోవడమో ఎండిపోవడమో జరిగింది. పులగూరు, కొండూరు మొదలైన చోట్ల ప్రధాన వాణిజ్య పంటయైన వేరుశనగ నూర్లకొద్దీ ఎకరాల పంట ఎండిపోయిందనే బాధాకరమైన విషయముకూడా తమకు తెలియజేస్తున్నాము.

ఇక పర్యవసానము పైనపే ఆధారపడిన మెట్టపైన్లు పూర్తిగా ఎండిపోవడంతో మెట్టపైర్లపై ఆధారపడిన దాదాపు నూటికి 85 మంది రైతు, కూలీల వేలాది కుటుంబాలు నేడు పూర్తి వస్త్రంతో కాలము గడుపుతున్న, హృదయాన్ని కదిలించివేసే అతినికృష్టమైన పరిస్థితినికూడా తమదృష్టికి తెస్తున్నాం. పనులులేక వ్యవసాయ కూలీలు, ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. నీటి ఎద్దడితో పంటలుపోగొట్టుకొన్న మధ్యతరగతి రైతులు ఆదాయముతగ్గి అప్పులవాలగుచున్నారు. మాతాలూకా ప్రజానీకానికి యీ క్రింది తక్షణ దర్యాప్తుద్వారా సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని తాలూకాలో బాధలకు లోనైన వేలాది పేద ప్రజానీకం పక్షాన తమకు విన్నవిస్తున్నాం.

1. మా తాలూకాలోని ఎక్కువ చెరువులు పూడిపోయినాయి. వాటిలోని మన్ను తీయించి దంద్వారా కూలీలకు పనులు కల్పించవలెను.

2. రైతులు బావులు త్రవ్వుకొనుటకై ఎక్కువగా అప్పులు పుచ్చుకొనవలెను. దీనిద్వారా యిటు రైతులకు పొన్ను, అటు కూలీలకు పనులు కల్పించినట్లవుతుంది.

3. ప్రతి 500 మంది జనాభాకు గ్రామానికి చొప్పున్నవు దిపోపెట్టి సబ్సిడీ రేట్లకు ధాన్యం సరఫరా చేయించాలి.

4. ఉన్న బావులను రోతు చేయించుకొనుటకై సవీన యంత్రాలను సమకూర్చి రైతులకు అప్పులు మంజూరు చేయాలి.

5. మా తాలూకాలో ప్రతి చెరువు గర్భమందు వీడున్నది. అదట బావులు త్రవ్వి నీళ్ళు ఎండభూములకు మళ్ళించుకోవడానికి ఆర్థిక స్థితిలోనున్న నేట రైతాంగానికి సాధ్యముకాని పని కాబట్టి, ప్రతి చెరువులోను ప్రభుత్వమే స్వయముగా బావులను త్రవ్వించు కార్యక్రమంచేపట్టి వీరు సరఫరా చేయించాలి.

కరువుకు పుట్టినిల్లయిన రాయలసీమ ప్రాంతవాసులైన మాపై ఎల్లప్పుడు యీ కరువు రాక్షసి కబంధ హస్తాలు పడుతూనే యుంటాయి. కాబట్టి శాశ్వత ఇరువ నివారణ పథకముద్వారైన యీ క్రింది పర్యవసానాలు తీసుకోవాలని కూడా తెలియజేస్తున్నాం.

1. జీవనదులు లేని యీ ప్రాంతాలలో ప్రభుత్వము భూగర్భ సర్వే చేయించి జలధారాలను కనుగొని స్వంత దాన్యతపై "బావుల ప్రాజెక్టులు" ఎణికోకద్వారా, బావులను త్రవ్వించి ఎండ భూములకు నీటిని సరఫరా చేయవలెను.

2. ఎడమటి కనుమలలో పుట్టి అరేబియా సముద్రములో కలియు కరావతి, ఉప్పావతి జీవనదులు నీటిని, పైనూరు రాష్ట్రము నీ తుంగభద్ర, చిత్రదుర్గం జిల్లాలగుండా మా ప్రాంతాలకు మళ్ళించుట ద్వారానూ కావేరి వరదనీటిని మైసూరు రాష్ట్రము గుండానూ మా ప్రాంతాలకు సరఫరా చేయవచ్చును. కాన వెంటనే అంతర్ రాష్ట్ర ఇంజనీరు బృందాన్ని నియమించి సర్వే చేయించవలెను.

3. ప్రభుత్వము భూగర్భసర్వే చేయించి ఖనిజ సంపదను కనుగొనుటద్వారా మా ప్రదేశాన్ని పారిశ్రామికపరంగా కూడా అభివృద్ధి చేయాలి.

4. తాత్కాలిక, శాశ్వత, కరువుపరిహార కార్యక్రమాలను తక్షణం ప్రారంభించుట ద్వారా ఆదాయగ కరువు కాటకాలను గుర్తించి ప్రజలకు జీవనోపాధి కల్పించి శాశ్వతంగా కరువు బారినుండి విముక్తి కలిగించగలరని కోరుతున్నాము.

చేనేత పరిశ్రమ పునరుద్ధరణావశ్యకత

శ్రీపడాలరామారావుప్రసంగం

సిరిసిల్ల, ఫిబ్రవరి 11

సిరిసిల్లలో ఈనెల 4 వ తేదీ చేనేత కార్యకర్తల సమావేశములో రాష్ట్ర చేనేత సంఘ నాయకులు శ్రీ పడాల రామారావు చేనేత పరిశ్రమ గురించి 2 గంటలసేపు వివరమైన ప్రసంగాన్ని చేశారు.

ఆయన ప్రసంగంలో యిలా వుంది ఒక నాడు చేనేత పారిశ్రామికుడు చీరనీ చీరాంబరాలు తయారుచేసి ఎంతో కీర్తిని వహించాడు కాగా ఈనాడు వారు తయారు చేసినగుడ్డ అమ్ముడుపోక పూర్తిగా కష్టనష్టాలకు లోనవుతున్నారు. ఇదివరకే మిల్లు గుడ్డ పోటీవలన చేనేతగుడ్డ విపరీతంగా పాడైపోతున్నదని పారిశ్రామికులు ఎన్నో ఇబ్బందులకు గురిఅవుచున్నారు. గుడ్డితో మెల్లగా నేతకారుకైనా తోడ్పడుతున్న రిబేటును రద్దుచేయటం వలన వైపు మరమగ్గాలను ప్రవేశపెట్టడం ద్వారా మూలిగే నక్కపై తాటిపండుపడినట్లుగా చేనేత పారిశ్రామికులను మరింత కృంగతీస్తుంది. మరమగ్గాలను ప్రవేశపెట్టే సందర్భంలో ప్రభుత్వవాదన ఏమిటంటే నాణ్యత పండవర్ప ప్రణాళికాంశాలకు దేశ జనాభా 84 కోటు అవుతుందని. నగటున మనిషికి సంవత్సరానికి 20 మీటర్ల చొప్పున దేశ జనాభా 1120 కోట్లు మీటర్ల గుడ్డ కావాలని. ప్రస్తుతము చేతిగ్గాలు, మరమగ్గాలపై 500 కోట్ల గజాలు, మిల్లులపై 510 కోట్ల గజాలు మొత్తం 1070 కోట్ల గజాలు ఉత్పత్తి అవుతుందని, మరో 50 కోట్ల గజాల గుడ్డ కొరత వుంటుందని వారి అంచనాలు, కాని ఈ వాదనలో పసలేదు. దేశంలో యీనాడు 23 వేల 8 వందల చేనుగ్గాలు వున్నవి. వీటికి ప్రభుత్వం సవతితల్లి ప్రేమను విడచి సక్రమంగా తోడ్పడి మిల్లుధరకే నూలును సప్లయి చేసి వారిగుడ్డకు గ్యారంటీ ఇచ్చినట్లయితే ప్రతి మగ్గానికి సాలుకు 2 వేల గజాలు చొప్పున 576 కోట్ల గజాలు వుత్పత్తి చేయబడుతుంది. ఆ విధంగా కొరతను పూర్తి చేయటానికి వీలుంటుంది. ప్రభుత్వం చేత దీనిని ఒప్పించేందుకు పార్టీ విభేదాలు లేకుండా చేనేత సమాజం ఐక్యమై పోరాడాలని అన్నారు.

ప్రభుత్వరంగ ఉక్కు ఫ్యాక్టరీలకు ప్రత్యేక సంస్థ

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

ప్రభుత్వరంగంలోని ఉక్కు ఫ్యాక్టరీలను వటబద్ధమైన సంస్థ ఆధ్వర్యం క్రిందికి తీసుకురావాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు నేడు లోక్ సభలో ఉక్కు శాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను పటిష్టపరచే సంస్థ ఆధ్వర్యం క్రిందికి తీసుకురావాలని పరిశీలన సంస్కరణం కమిషన్ సిఫార్సు చేసినట్లు కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

ప్రభుత్వరంగ ఉక్కుపరిశ్రమను పురస్కరించి సమస్యలు యింకా ప్రభుత్వ పరిశీలనలోవున్నట్లు తెలియజేశారు.

1967 ఏప్రిల్ నుండి డిసెంబరువరకు దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీకి రు 515 లక్షలు, భిలాయికి రు 485 లక్షలు, దుర్గాపూర్ ఫ్యాక్టరీకి 1.264 లక్షల నష్టం వచ్చినట్లు అంతకు ముందు చేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. పైనష్టం దేశంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం ఫలితంగా ఉక్కుకు డిమాండు పడిపోయినందువల్ల సంభవించిందని అన్నారు.

ఈ నష్టాన్ని పూడ్చుకోడానికి ఎగుమతులకోసం తీవ్రంగా కృషి జరిపినట్లు, ఫలితంగా హిందుస్తాన్ ఉక్కు ఫ్యాక్టరీ ఎగుమతులు రు. 2 కోట్ల నుండి రు. 8.5 కోట్లకు పెరిగినట్లు తెలియజేశారు.

5025 వాగన్ల ఇనుము, మేంగనీస్ రవాణా

దక్షిణ మధ్యరైల్వేచే

హైదరాబాదు, ఫిబ్రవరి 12

బెల్లారి హాల్టేట్ విభాగాన్నుండి గోవా రేవుకు కిందటినెలలో 5025 వేగన్ల ఇనుము, మేంగనీస్‌ల ముడిపదార్థం దక్షిణమధ్యరైల్వే వారి రవాణా సౌకర్యంతో ఎగుమతి చేయబడింది. అంటే రోజుకు సగానరక 162 వేగన్ల ముడిపదార్థాన్ని ఎగుమతి చేయడంతో దక్షిణ మధ్యరైల్వే వారు కృతకృత్యులైనారు.

ఇటీవలి సంవత్సరాలలో ఇంత హెచ్చు మొత్తం ముడిపదార్థం రవాణా జరగలేదు. రవాణా కొండరగా జరగాలని రైల్వేయంతో డీసెల్ ఇంజన్లు వాడబడ్డాయి.

కోటి రూపాయలలోపు నలభై లక్షలు మాత్రమే పంపకం

తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయాభివృద్ధి తీరుతెన్నులు

కాకినాడ ఫిబ్రవరి 12

తూ॥ గో॥ జిల్లాలో 1968-69 సంవత్సరంలో ఎక్కువగుడిసిన్చే పరిసంపదను జిల్లాకాలంలో 82 400 ఎకరాల్లోనూ, రాబీ కాలంలో 63.400 ఎకరాల్లోనూ పెట్టిందామని, నిర్ణయించడంజరిగింది.

10 వేల మిలియన్ ఉన్నుల రసాయనిక ఎరువుల జిల్లా కో. ఆపరేటివ్ మార్కెటింగ్‌సొసైటీలో వున్నవి. ఫిబ్రవరి 15 వ తారీఖు లోపు మరో 15 వేల మిలియన్ ఉన్నుల ఎరువులు వస్తాయని ఆశించబడుతూ వుంది.

1968-69 సంవత్సర కాలంలో 14.24 లక్షల రూపాయల విలువగల క్రిమిసంహారక మందులు ఈ జిల్లాకు అవసరమై వుంది. ఈ మందుల ఉపయోగానికి పరికరాలకొరకు లక్ష రూపాయలు వ్యయమౌతుంది.

ఈ స్కీము క్రింద రైతులకు అప్పులు యిచ్చేందుకు 11 లక్షల రూపాయలు అవసరమౌతుంది.

ఈ ఆర్థిక సంవత్సర కాలంలో 500 ఎంక్విరీక్ సంపులెట్లు యేర్పరచడం జరగింది. ఈ జిల్లాలో దీర్ఘకాలిక అప్పులు క్రింద కేటాయించబడ్డ 1 కోటి రూపాయలలో యిప్పటికి 40 లక్షల రూపాయలు మాత్రమే రైతులకు యివ్వడం జరిగింది

20 వేల ఎకరాల్లో సాంద్ర వ్యవసాయం

తూ. గో. జిల్లాలోజిల్లా డెవలెప్‌మెంటుబోర్డు ఆదేశానుసారం దాని ఆధ్వర్యాన ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలు అమలుజరుపబోతున్నారు. యీ కార్యక్రమ నిర్వహణకు ఆగ్రికల్చరల్ రీసైనాన్స్ కార్పొరేషన్ సహాయం చేస్తుంది. 20 వేల ఎకరాలబొలం సాంద్ర వ్యవసాయం క్రిందకు గొనిపబడుతుంది.

ప్రస్తుతం ఈ కార్యక్రమం జిల్లాలో 11 సమితులలో అమలు జరుపబడుతుంది. 11 సమితుల్లో అమలు జరుపబోవు ఈ ప్రణాళికకు దాదాపు 1.7కోట్ల రూపాయలు వ్యయమవుతుంది

యీ ప్రణాళిక ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సొసైటీజిల్లాబ్యాంకు సంపదగ జరిగింది. కేంద్ర భూమిరహిత బ్యాంకు నుండి నిధులు యీ స్కీముకు విడుదల చేయవలసి వుంది. కాబట్టి రిజిస్ట్రార్ ఆమోదం కొరకు పంపడం జరిగింది.

జి. వోలు అమలు పర్చాలని డిమాండ్

హైదరాబాదు పనివారల సమావేశంలో తీర్మానం

తూ. గో. జిల్లా అమలాపురం పట్టణ డివిజన్ హైదరాబాదు పనివారల సమావేశం ఈనెల 4వ తేదీ శ్రీ తాళ్ళాయము అధ్యక్షత జరిగింది. డివిజన్ యూనియన్ కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, జి.ఓ.లను అమలు పర్చుటలో అధికార నిర్లక్ష్య వైఖరి పైన, యీ మధ్య అధికారులతో జరిపిన సంప్రతింపుల గురించి, వివరమైన రిపోర్టు యిచ్చారు.

ఇటీవలి సంవత్సరాలలో ఇంత హెచ్చు మొత్తం ముడిపదార్థం రవాణా జరగలేదు. రవాణా కొండరగా జరగాలని రైల్వేయంతో డీసెల్ ఇంజన్లు వాడబడ్డాయి.

రిక్షా వర్కర్ల ఆగచాట్లు

కాకినాడ, ఫిబ్రవరి 12

కాకినాడలో 1300 రిక్షాలున్నవి. పురుషులు 3 వేలమంది కార్మికులున్నారు. ఆ రిక్షాలు నిలుపుకొనుటకు మున్సిపల్ స్థానములు లేవు. మెయిన్ రోడ్డు నుండి సినిమా రోడ్డులో కాళీ రిక్షాలు ఆపలు పనివ్వడం లేదు. మెయిన్ రోడ్డులో నిటీ ఎంపోరియం ప్రాంతంలో చిన్నకాల్వ గంటలు తరబడి వుంటాయి. అని ఆలాగున వుండగా రిక్షాలను రానివ్వక పోవడం సరియైనది కాదు. నిటీ బస్సులపైన లగేజీలు పెట్టుకొని స్టాండ్‌లో దింపకుండా పరా పరి కొట్టుల దగ్గరకు తీసుకువచ్చి దింపుతున్నారు. దీనివల్ల రిక్షా కార్మికులకు నష్టం వస్తుంది. యింకా పోలీసులు ప్రతినిత్యం చిన్న విషయాలపై కూడా కేసులు పెడుతూ యున్నారు. ముఖ్యంగా రాత్రులయందు రిక్షా కార్మికులను దొంగలని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళడం, అక్రమ కేసులు పెట్టడం జరుగుతున్నది. రిక్షా యజమానులు రిక్షాలు నమ్మే కాలంలో డి.ఎస్, ఎ.ఎస్.ఓలతో చేసుకొన్న ఒప్పందాలను పాటించుటలేదు. ఈ విషయమై కూడ డి. యస్. పి. వర్యులు తీసుకోవలసిందిగా వర్కర్సు సంఘం కోరుతూ వుంది.

కారు ప్రమాదంలో రిక్షాకార్మికుని మృతి

కాకినాడ తాలూకా ఆఫీసు యెదుట గత సంవత్సరం సెప్టెంబరు 14 వ తేదీన ఎ. పి. వై. 1145 నెంబరుగల కారు శ్రీ పోలారావు అన్నున్న రిక్షాపై పోగా రిక్షా ముక్కలు ముక్కలయి పోయింది. రిక్షా డ్రైవర్ పోలారావు అన్నున్నకు కాళ్ళు విరిగినవి. తలకు బలమైన గాయాలు తగిలినవి. రిక్షాలోవున్న కెప్టెన్ జె. వి. రావు కాలుకూడా విరిగినది.

ఇంత అపాయం జరిగినా సదరు కారునడుపుతుండిన శ్రీ టి. వి. రంగారావు కారుతీసుకెళ్లిపోయాడు.

దెబ్బలతగిలినడ్రైవర్ అనుమతి చేర్పటం జరిగింది. రిక్షాలోవున్న శ్రీ జె. వి. రావు కొంతకాలానికి బాగుపడ్డా - రిక్షాడ్రైవరు మాత్రం అనుమతి నుండి పెనవలికి వచ్చిన కొంతకాలానికి మృతిచెందాడు.

యీ ప్రమాదంగురించి పోలీసులు ఇంత వరకు ఎలాంటి దర్యాప్తు తీసుకోవడం గాని, కోర్టులో కేసు పెట్టడం గాని జరగ లేదు. అయితే యూనియన్‌తరపున అధ్యక్షులు శ్రీ డాక్టర్ హుస్సేన్ రాజమండ్రి కోర్టులో కేసు దాఖలుచేశారు.

పోలీసుల నిర్లక్ష్య వైఖరిని యూనియన్ తీవ్రంగా గర్హిస్తూ వుంది.

ఈ నెల 12 వ తేదీన సోవియట్ నౌకా దళాధిపతి విశాఖ ఓడరేవును సందర్శించుటకు వెళ్ళారు.

యిళ్ళస్థలాల పట్టాలకై అందోళన

గూడూరు తాలూకాలో

గూడూరు, ఫిబ్రవరి : 12

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా నెలబల్లి రెడ్డిపల్లి గ్రామంలో యీ నెల 10 తేది రాత్రి సీతా రామమూర్తి అధ్యక్షతన గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం జరిగింది.

వ్యవసాయ కార్మిక సంఘ అవసరాన్ని గూర్చి గూడూరు డివిజన్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్య తెలియజేశారు.

గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం గురించి యోచించి చేసుకొని శ్రీ రమణయ్య ప్రెసిడెంటుగా, శ్రీ ఆనందరాజు జగ్గయ్య కార్యదర్శిగాను శ్రీ సి. గోరాలు కోశాధికారిగా, మరో ఇద్దరు కార్యవర్గ సభ్యులను యెన్నుకోవడం జరిగింది. పై సంఘాన్ని రెడ్ యూనియన్ పక్షం క్రింది రిజిస్టరు చేయించాలని సదరు సంఘం ఎ. ఐ. టి. యు. సి అనుబంధ సంఘంగా చేర్చాలని తీర్మానించడం జరిగింది.

గ్రామంలో 21 సం॥ నుండి 60 సం॥ వరకు భూమి లేని ఇండ్లు కట్టుకొని నివసించు వీరరైతులు వ్యవసాయ కార్మికులకు తక్కువ ఎట్టారిస్తారని, 2, 3 4 సర్వేనెంబరులలో యున్న బంజరు భూమిని సుమారు 40 యకరాలు వ్యవసాయ కార్మికులకు పట్టాలిస్తారని ఈ సమావేశం తీర్మానించింది.

కంకిపాడు బ్లాకులో కూలిదండు యాత్ర

వేలాదిగా పాల్గొనాలని బ్లాక్ కమ్యూనిస్టు సమితి అభ్యర్థన

కంకిపాడు, ఫిబ్రవరి 11

కృష్ణాజిల్లా కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి యీనెల శేకి పెనమలూరు గ్రామ సర్పంచ్ కామ్రేడ్ మండవ వెంకటనారాయణ అధ్యక్షతను కంకిపాడు గ్రామంలో జరిగినది.

ఈ సమావేశంలో హైదరాబాదులో జరిగే కూలిదండు యాత్రకుముందు మార్చి మొదటి వారంలో "కంకిపాడు బ్లాక్ కూలిదండు జైత్రయాత్ర" జరపాలని తీర్మానించింది.

ఈ కార్యక్రమం 6రోజులు జరుగుతుంది. 6 దళాలు 77 మైళ్ళనడిచి 44 గ్రామాల్లో పర్యటించుట, సదస్సులు జరుపుతుంది. ఈ కార్యక్రమంలో మొత్తం 600మంది పాల్గొంటారు. మార్చి 7 వ తేదీ రాత్రి కంకిపాడు యాత్రా ముగింపు ప్రదర్శన, బహిరంగసభ జరుగుతాయి.

పార్టీ సభ్యులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని యీ కార్యక్రమం జయప్రదం చేయాలని బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ కోరుతోంది.

దేశమంతటా ఒకే విద్యుచ్ఛక్తి గ్రిడ్

త్వరలో ఏర్పడనున్నదని శ్రీ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13

దేశంలోని వివిధ ప్రాంతాలలో గల విద్యుదుత్పత్తి కేంద్రాలను కలుపుతూ త్వరలో ఒక విద్యుచ్ఛక్తి 'గ్రిడ్' ఏర్పాటు చేయబడనున్నదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడిక్కడ తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు సమానంగా విద్యుచ్ఛక్తిని అందించడంలో ఎన్నో లాభాలున్నాయని ఆయన అంగీకరించారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలతో కలిసి గ్రిడ్‌లు ఏర్పరచే విధంగా దేశ పడమర ప్రాంతంలో మహారాష్ట్ర, గుజరాత్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలో విద్యుత్‌శక్తిగల నెలకొల్పబడ్డాయని ఆయన తెలియజేశారు.

విజయనగరంలో విద్యాసంస్థల మూత

విజయనగరం, ఫిబ్రవరి 13

విజయనగరంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా జనవరి 20 నుండి ఇంతవరకు కాలేజీ, హైస్కూళ్ళు మూసివేయడం జరిగింది. ఈ విధంగా ఎంతకాలం జరుగుతుందో తెలియడంలేదు.

ఆర్.యం.ఎస్. యూనియన్ వార్షికోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 12

గుంటూరు బ్రాంచి ఆర్. యం. యస్ ఎంప్లాయీస్ యూనియన్ (మెయిల్ గార్డ్సు మరియు సిబ్బంది సంఘము) ద్వితీయ వార్షిక సమావేశం ఈ నెల 4వ తేదీ జరిగింది.

నూతన సంవత్సరానికి శ్రీ పి. సుబ్బారెడ్డి అధ్యక్షులుగానూ, శ్రీ కె. సూర్యనారాయణ సింగ్ కార్యదర్శిగాను క్రొత్తకమిటీ ఎన్నుకో బడింది.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం 18.2.69 ఆదివారం ఉదయం 11 గంటలకు సంతనూతలపాడు గ్రామ కచ్చేరీలో జరుగుతుంది.

* * *

ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 25.2.69 ఆదివారం ఉదయం 11 గంటలకు ఒంగోలులో పెండ్యాలవారి సత్రంలో జరుగుతుంది. సభ్యులెల్లరూ సకాలంలో హాజరుకావలసినదిగా తాలూకా గ్రామోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బారావు కోరుతున్నారు.

* * *

ప్రముఖ సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి వర్ధంతి సభ 17 వ తేదీ శనివారం కృష్ణాజిల్లా అంగలూరులో జరుగుతుంది. శ్రీ కోయూరి పున్నయ్య భాగవతార్ హరికథ చెబుతారు.

* * *

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ పార్లమెంటరీకార్యదర్శుల సమావేశం యీ మాసం 14 వ తేదీ సాయంకాలం 4 గంటలకు హైదరాబాదులోని రంగాభవన్‌లో జరుగుతుంది.

చేనేత కార్మిక సమస్యలపై శ్రీ మురార్జీ దొంగాటకం

ప్రదేశ్ చేనేత సంఘ నాయకుని విరసన

రామచంద్రపురం, ఫిబ్రవరి 13

చేనేత కార్మిక సమస్యలపై ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి ఆడుతున్న దొంగాటకంను నిరసిస్తూ రాష్ట్ర చేనేతసంఘ నాయకులు శ్రీ అల్లక తాతాచార్యులు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది.

ఫిబ్రవరి 17 వ తేదీన బెంగుళూరులో దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిపి చేనేత పరిశ్రమ సమస్యలను పరిష్కరించేందుకు శ్రీ మురార్జీదేశాయ్ సంకల్పించాడు. ఆర్థిక మంత్రితా 1968-69 సంవత్సరం బడ్జెట్‌లో ఈ పరిశ్రమకు ఒక గొప్పగా సమస్యలను పరిశీలించడం ఆయన ముఖ్యోద్దేశం. ఇది శ్రీహరిహృదయ పరివర్తనేనా అయితే, చేనేతపరిశ్రమకృంగిపోవడానికి కారణం ఈ పరిశ్రమపై విధింపబడిన పన్నులు అనీ, ఈ పన్నులను పన్నరద్దుచేయడం ద్వారా తమపంతు దాన్యత తీరగాదనే విషయం పత్రికల వార్తలవల్ల వ్యక్తమవుతోంది. ఈ వార్తలవల్ల శ్రీవారి బూటకం తెలుస్తోంది. అందుచేత, కేవలం పన్నుల సంస్కారంతోనే చేనేత సమస్యలు పరిష్కరించబడజాలయని ప్రజలు కల్పించడానికి ప్రయత్నిస్తే చేనేత పరిశ్రమపట్ల కేంద్ర ప్రభుత్వ వంచక వైఖరి ఏమాత్రం వదలలేదనేది స్పష్టం. ఇప్పటికైనా, ఈ వైఖరి మార్చుకుని, చేనేతపరిశ్రమ సమగ్రమగా, దానిసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చి

బెంగాల్ అంతటా మహిళల శాసనోల్లంఘన

కలకత్తాలో శ్రీమతి గీతాముఖర్జీ దళంచే పోలీసు వలయాల ఛేదన

కలకత్తా, ఫిబ్రవరి 13

బెంగాల్లో ఐక్యసంఘటన నడుపుతున్న శాసనోల్లంఘనోద్యమంలో భాగంగా నేడు కలకత్తాలో రాజభవన్ ఉత్తరద్వారంవద్ద కమ్యూనిస్టు శాసనసభ్యురాలు శ్రీమతి గీతాముఖర్జీ నాయకత్వాన స్త్రీలదళం ప్రజల హర్షధ్వానాల మధ్య పోలీసు వలయాలను ఛేదించుకుని ముందుకు సాగిపోయింది.

ఘోష్ మంత్రి వర్గానికి వ్యతిరేకంగా ఐక్య సంఘటన నడుపుతున్న శాసనోల్లంఘనోద్యమం. మూడవ పట్టంలో నేడు, 12వ రోజు 'మహిళా దినంగా' జరుపబడింది.

ఈ ఉద్యమాన్ని తిలకించటానికి ఎస్ప్లనేడ్ వద్ద వేలాది ప్రజలు గుమిగూడారు.

అంతకుముందు ఎస్ప్లనేడ్ వద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన 98 మందితో కూడిన ఒక దళాన్ని పోలీసులు అరెస్టు చేశారు.

బియ్యం మిల్లుల జాతీయకరణకు డిమాండ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

బియ్యంమిల్లుల పరిశ్రమను జాతీయం చేయాలని నేడు రాజ్యసభలో ప్రజాసోషలిస్టు పార్టీ సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు డిమాండ్ చేశారు.

మూడు గంటలపాటు చర్చ జరిగిన అనంతరం రాజ్యసభ బియ్యం మిల్లుల పరిశ్రమ నవరణబిల్లును ఆమోదించింది.

1958 బియ్యం మిల్లుల పరిశ్రమ క్రమబద్ధ పరచటానికి సవరణ తెస్తూ యీ బిల్లును ఆమోదించారు.

రైతులతో యేర్పాటు చేయబడిన రిజిస్టర్ సహకార సంఘాలు, భారత ఆహార కార్పొరేషన్లాంటి ప్రభుత్వ రంగ సంస్థలకు బియ్యం మిల్లులు నిర్మించేందుకు అనుమతి యివ్వడంలో ప్రాధాన్యం యివ్వడానికి యీ సవరణ ఉద్దేశించబడింది

ఒక సంవత్సరంపాటు యేదైనా బియ్యం మిల్లు నడిచేయకుండా వుంటే దానికి తిరిగి బియ్యం ఆడించే అధికారం వుండదని, అలా ఆడించుకోవాలంటే తాగాగా అనుమతి తెప్పించుకోవాలని యీ బిల్లులో తెలియజేశారు.

ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి.పి. సింధే యీ బిల్లును ప్రవేశపెట్టారు.

చెరుకు ధర

పెంచినా ప్రయోజనం లేదని మంత్రి సమాధానం

హైదరాబాద్, ఫిబ్రవరి 13

చెరకుధరను టన్నుకు 75 రూపాయల నుండి 80 రూపాయలకు పెంచాలని ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం చేసినా, కోతల తడుణం దాదాపు పూర్తయిన ఈ సమయంలో ఈ మార్పు మూలంగా ఎట్టి ప్రయోజనమూ సిద్ధించదనే దృష్టితో కేంద్రం ఆ ప్రతిపాదనను తిరస్కరించిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయమంత్రి లింగయ్య వెల్లడించారు.

శ్రీ సి. వి. కె రావు ప్రశ్నకు సమాధానం చెపుతూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి పైవిధంగా తెలియపర్చారు.

శ్రీయుతులు వి. హెచ్. రాజేశ్వరరావు (నగర కోటయ్య. వానిలాల్ ఆనందప్రశ్నలకు సమాధానమిస్తూ ఇటీవల ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటుకు, ఉత్పత్తిదారులకు మధ్య జరిగిన సంభాషణల అనంతరం రాష్ట్రంలో చెరకు ధర 110 రూపాయలుగా నిర్ణయించబడింది ధరను ఇంకా పెంచటానికి అవకాశం లేదనీ మంత్రి తెలియచేశారు.

40 శాతం చక్కెరను స్వేచ్ఛా విక్రయానికై అనుమతిపొందిన ఫ్యాక్టరీ యజమానులు అంతులేని లాభాలు పొందుతున్నమాట నిజంకాదా? మరి ఈలాభాలలో భాగాన్ని ఉత్పత్తిదారులకు కూడా లభించజేసేందుకు ప్రభుత్వం ఏమి చేస్తుందని ఒకరు ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ పరిశీలించిన అనంతరమే ధర నిర్ణయించబడిందని మంత్రి అన్నారు. తరువాత ఈ విషయాన్ని దాటవేస్తూ మార్కెట్టులో ధరల హెచ్చు తగ్గులపై సిద్ధాంతాలను గూర్చి వేదాంతం చెప్పి "ఇవాళ స్వేచ్ఛా మార్కెట్‌లో 350 లేక 380 రూపాయలు అమ్ముతున్న చక్కెర రేపు 160 రూపాయలకు పడిపోవచ్చు. ప్రతీ విషయమూ సప్లయి డిమాండ్ ద్వారానే నిర్ణయింపబడినా ఇవి జరిగొచ్చునన్నారాయన.

ఫ్యాక్టరీలకు, చెరకు ఉత్పత్తి దారులకు మధ్య జరుగుతున్న ఈ ధరల సమరం మూలంగా వినియోగదార్లపై అదనపుభారం పడకుండా ఎట్టి చర్యలు తీసుకోబడ్డాయని డాక్టర్ టి. ఎస్. మూర్తి అనుబంధ ప్రశ్న వేశారు. దానికి మంత్రి సమాధానంచెప్తూ రైతులలో చాలా మంది వినియోగదారు కూడాను అంటూ ప్రతిరైతూ చక్కెరను పండించక పోవచ్చునని కూడా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం చెరకు పరిశోధన కేంద్రాన్ని అనకాపల్లిలో కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోందనీ కాని ఇప్పటి వరకూ తూమిని స్వాధీనపర్చుకోవటం జరగలేదనీ శ్రీ కె. గోవిందరావుకు వ్యవసాయమంత్రి తెలిపారు.

కళాశాల ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు

1966 తరువాత వివిధ కళాశాలల్లో నియమింపబడ్డ ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్ణయించిన నూతన వేతనస్కేళ్ళకు అర్హులు కారని శ్రీ వెంకట్రావుకు విద్యామంత్రి తెలియపర్చారు.

శ్రీ వానిలాలకు సమాధానమిస్తూ గుంటూరు ఎమ్. బి. టి. ఎస్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 'టెక్స్‌టైల్ టెక్నాలజీ'ని అదనపు కోర్సుగా కొనసాగిస్తున్నారనీ, ఆ కోర్సును పాలిటెక్నిక్‌లో భాగంగానే చేయబడిందనీ విద్యా మంత్రి తెలిపారు.

శ్రీ గోవిందరావు ప్రశ్నకు సమాధానమిస్తూ ఇంజనీరింగ్ కోర్సులో అనేక విధాలున్నవి కాబట్టి దాన్ని ఈ సంవత్సరపు నూతన విద్యా విధానంలో 8 వ తరగతి క్రిందకు చేర్చలేదని మంత్రి తెలిపారు.

సంస్కృత శాఖా డిప్యూటీ డైరెక్టర్ పదవి

సంస్కృత శాఖకు డిప్యూటీ డైరెక్టరు పదవి మాత్రంగాఏర్పాటు చేయబడిందని శ్రీ ఎమ్. గోవిందరావుకు విద్యామంత్రి తెలిపారు. ఆ పదవికి వేతనపుస్కేలు నెలకు 700-1100 రూపాయలవరకు వుంటుందని. నెలకు 50 రూపాయల ప్రత్యేకఅలవెన్సు ఇవ్వబడుతుందని చెప్పాడు.

విద్యాశాఖమహాసభ డైరెక్టర్లకు నెలకు 325 రూపాయలనుండి 700 వరకు వేతనం ఉంటుందన్నారు.

శ్రీ వెంకయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలోని అన్ని మిడిల్ స్కూళ్లు, ప్రాథమిక స్కూళ్ళన్నీ అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు హై స్కూళ్ళు ఏర్పాటు చేయబడ్డాయని విద్యామంత్రి తెలిపాడు.

రష్యా నిపుణులచే నూనె డ్రిల్లింగ్ పని పరిశీలన

అహ్మదాబాద్, ఫిబ్రవరి 13

సోవియట్ నూనెశాఖ ప్రథమ డిప్యూటీ మంత్రి యస్. ఎ వసుకోవ్ నాయకత్వాన భారతదేశంలో పర్యటిస్తున్న నూనె నిపుణుల బృందం నేడు ధాకర్, నవగామ్ వద్ద డ్రిల్లింగ్ పనిని పరిశీలించింది.

అహ్మదాబాద్‌కు 25 మైళ్ళ దూరంలో ఈ డ్రిల్లింగ్ జరుగుతున్నది

రెండు కేంద్రాల వద్ద ప్రత్యక్షం పనికి సంబంధించిన వివరాలను సోవియట్ ప్రతినిధి వర్గం తెలుసుకున్నది

నవగాం సందర్శించి సోవియట్ ప్రతినిధి వర్గానికి పౌర సన్మానం చేసింది గ్రామంలోని స్త్రీలు, పురుషులు ఎంతో ఆప్యాయంతో సోవియట్ బృందానికి స్వాగతం చెప్పారు.

తనకి ఆ గ్రామంలో జరిగిన ఘన సన్మానం ఉభయ దేశాల మధ్యగల సుహృద్భావ సంబంధాలకు చిహ్నంగా తాము అభిప్రాయపడుతున్నామని సోవియట్ ప్రతినిధి వర్గ నాయకుడు అన్నారు భారతదేశంలో సోవియట్ సహకారంతో మొత్తం 42 ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయని చెప్పారు.

భారతదేశంలో సహజ వంపదకు కొరతలేదని, నూనెనిల్వలు కూడా అపారంగా వున్నాయని అన్నారు ఈ వనరులను వినియోగించుకోవటం ద్వారా భవిష్యత్‌లో భారతదేశం సంపన్నవంతం కాగలదని అన్నారు.

బరోడాలో చర్చలు

డ్రిల్లింగ్ పనిని తిలకించిన ప్రతినిధివర్గం బరోడాలోని, నూనె, ఖనిజ నాయుళ్ల కమిషన్ అధ్యక్షులతో, సాంకేతిక సమస్యలగురించి చర్చలు జరిపింది

భారత భూగర్భ పరిశోధన శాఖ సలహాదారు డాక్టర్ డి.జి. దేశపాండే; నూనె, ఖనిజ నాయుళ్ల కమిషన్ సభ్యుడు మండలం ప్రధానాధికారి ఇంజినీయర్ సుబ్రహ్మణ్యంగారు ఈ చర్చల్లో పాల్గొన్నారు.

శక్తివంతమైన రష్యా అణుజలాంతర్గాములు

వేలాది మైళ్ల దూరంలోని శత్రు లక్ష్యాలను ఛేదించగలవని ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 14

ప్రస్తుతం సోవియట్ వద్దగల అణ్వస్త్ర వాహక జలాంతర్గాములు వేలాది మైళ్ళ దూరానగల శత్రులక్ష్యాలను ఛేదించగలిగిన శక్తివంతమైనవని సోవియట్ నౌకాదళ కమాండర్ అడ్మిరల్ సెర్గీగోర్షకోవ్ చెప్పారు

గోర్షకోవ్ ప్రావ్దా విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూను టాస్ వార్తాసంస్థ నేడిక్కడ ప్రకటించింది.

సోవియట్ సాయుధ బలగాల్లో సోవియట్ నౌకాదళం అత్యంత శక్తిగల వాటితో ఒకటని ఆయన అన్నారు

సోవియట్ నౌకాదళాధిపతి గోర్షకోవ్ ప్రస్తుతం ఆంధ్ర దేశాలలోని విశాఖపట్నంలో పర్యటిస్తున్న విషయం భారతులకు విదితమే.

"మా జలాంతర్గాముల శక్తిని హెచ్చించడమైంది. ప్రస్తుతం ఎంతదీర్ఘకాలమైనా నదీ జలాల్లోపల వుండి, ఎక్కువ వేగంతో ప్రయాణించగలవు.

వాటి నిడివితోపాటు పోగల స్థాయిని, ప్రయాణ వేగాన్ని హెచ్చించడం జరిగింది, వందలాది వేలాది, మైళ్ళ దూరంలోగల శత్రు లక్ష్యాన్ని ఛేదించగల ఆయుధాలను అవి కొనిపోగలవు అని ఆయన అన్నారు.

ఈ నెల 17 వ తేదీ సమావేశంలోకూడా తాను పాల్గొనే అవసరమున్నదితే తిరిగి వస్తానని అన్నారు.

మద్రాసు శాసన సభ తీర్మానం దృష్ట్యా తమ మధ్య జరుగుతున్న చర్చల పరిశీలనను శ్రీ అన్నాదురై ఒప్పుకుంటూనా అని ఎన్నిసార్లు శ్రీ కామరాజ్ మద్రాసు ముఖ్య మంత్రిపై తన విశ్వాసాన్ని వ్యక్తంచేశాడు. అవసరమైతే మద్రాసు మంత్రితో ఈ విషయంపై చర్చిస్తానని ఆయన అన్నారు

హిందీ వ్యతిరేక ఉద్యమ కమిటీలో అభిప్రాయ భేదాలు

ఆందోళన కొనసాగించే విషయమై

హైదరాబాద్, ఫిబ్రవరి 13

రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనను కొనసాగించే విషయమై ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కళాశాల సంయుక్త కార్యాచరణ కమిటీలో అభిప్రాయ భేదాలు ఏర్పడినాయి.

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్న విద్యార్థిప్రతినిధులు కొంతమంది, ఆయన యిచ్చిన హామీతో సంతృప్తిపొందగా, మరికొందరు సంతృప్తిపొందక ఆందోళన కొనసాగించడానికి నిర్ణయించుకొని తమ పట్టణాలకువెళ్ళారు. కొంతమంది ప్రముఖులు రేపోజు రెండవదఫా ముఖ్య మంత్రిని కలుసుకున్నారు.

రాష్ట్ర ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధి శ్రీ వెంకట రామిరెడ్డి వగైరా వారితో మాట్లాడుతూ ఆంధ్రయూనివర్సిటీ ప్రాంతంలోని విద్యార్థులు ఆందోళన విరమణను నిర్ణయించుకున్నారని చెప్పారు.

ఆర్డినెన్స్ ప్రణాళికపై బడుగు దేశాల పట్టుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

బడుగుదేశాలకు సహాయం 1వ విషయంలో సంపన్న దేశాలు ఆర్డినెన్స్ ప్రణాళికను ఆమోదించేదీ లేదీ స్పష్టంగా చెప్పాలని బడుగుదేశాలు నేడు డిమాండ్ చేశాయి.

ఆర్డినెన్స్ ప్రణాళికను ఆమోదించకపోతే అందుకు కారణాలు ఏమిటో తెల్పాలని కోరాయి.

బడుగు దేశాల ప్రతినిధులు నేడు సమావేశమై వాణిజ్య మహాసభ చర్చల నివేదికను గురించి సంప్రదింపులు జరిపారు.

సంపన్న దేశాలు తమ జాతీయ ఆదాయంలో 1 శాతాన్ని, బడుగు దేశాలకు సహాయంగా యివ్వాలని, ఆర్డినెన్స్ ప్రణాళిక నిర్దేశించుకున్నది.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వేదిక

ఐ. రాస. వాణిజ్యమహాసభపై ప్రావ్దా వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

వలసవాద విధానానికి, సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా బడుగు దేశాలు సాగించవలసిన పోరాటానికి "ఢిల్లీలో జరుగుతున్న ఐ.రాస. వాణిజ్యాభివృద్ధి మహాసభ" "ఒక వేదిక" అయ్యిందని. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు అభివర్ణించింది

మహాసభల చర్చల గురించి ప్రావ్దా వ్యాఖ్యానిస్తూ, అమెరికా, తదితర సామ్రాజ్యవాద దేశాలు, ఆర్థికంగా బడుగు స్థితిలో వున్న దేశాలపై పన్నిదేశాలకానికి తమ సామర్థ్యాలను విధానాన్ని అమలు పర్చటానికి వాణిజ్యాన్ని ఒక సాధనంగా వినియోగిస్తున్నాయని విమర్శించింది.

బడుగు దేశాల ఆర్థిక పరాధీన స్థితిని అవకాశంగా తీసుకొని బడుగుదేశాల ముడి సరుకుల్ని చౌకగా కొట్టి వేయటానికి, ఆ దేశాల సంపదనులూటీచేయటానికి సామ్రాజ్యవాదులు వాణిజ్యాన్ని ఒక సాధనంగా వినియోగించుకుంటున్నారని ప్రావ్దా.

నిజలింగప్పతో కామరాజ్ భేటీ

భాషా సమస్యపై చర్చ

బెంగళూరు, ఫిబ్రవరి 13

భాషా సమస్యపై నేడు ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పతో శ్రీ కామరాజ్ చర్చించారు. రెండవదినా కూడా ఇరువురూ ఆయన చర్చ జరపనున్నారు.

పత్రికలవారితో మాట్లాడుతూ రేపు నెల 17 వ తేదీన ఇక్కడికి రానున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి ఉపన్యాసాన్ని శ్రీ మూర్తి భాషా సమస్యపై కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చిస్తారని శ్రీ కామరాజ్ అన్నారు

ఈ నెల 17 వ తేదీ సమావేశంలోకూడా తాను పాల్గొనే అవసరమున్నదితే తిరిగి వస్తానని అన్నారు.

మద్రాసు శాసన సభ తీర్మానం దృష్ట్యా తమ మధ్య జరుగుతున్న చర్చల పరిశీలనను శ్రీ అన్నాదురై ఒప్పుకుంటూనా అని ఎన్నిసార్లు శ్రీ కామరాజ్ మద్రాసు ముఖ్య మంత్రిపై తన విశ్వాసాన్ని వ్యక్తంచేశాడు. అవసరమైతే మద్రాసు మంత్రితో ఈ విషయంపై చర్చిస్తానని ఆయన అన్నారు

బడుగు దేశాలతో పోలెండ్ వాణిజ్యం అభివృద్ధి

ఢిల్లీ సభలో పోలెండ్ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

బడుగు దేశాలతో తమ వాణిజ్యం రానున్న కొలది సంవత్సరాలలో రెట్టింపు కాగలదని పోలెండ్ ప్రతినిధి నేడు ఐ.రా.స వాణిజ్యాభివృద్ధి మహాసభలో చెప్పారు.

మహాసభ ఏర్పాటుచేసిన సమావేశంలో పోలెండ్ ప్రతినిధివర్గ నాయకుడు మొత్రి జెవస్కీ మాట్లాడుతూ 1965 నాటికి పోలెండ్‌లో బడుగుదేశాల వాణిజ్యం 16 రెట్లు పెరుగుతుందని అన్నారు.

బడుగుదేశాల ఉత్పత్తుల్ని విరివిగా దిగుమతి చేసుకోవటానికి పోలెండ్ కృత నిశ్చయమై వుందని అన్నారు.

1966 లో తమ దిగుమతుల్ని 20.0 శాతం మేరకు బడుగుదేశంనుంచి చేయనున్నదని అన్నారు.

వర్తకం విషయంలో బడుగు దేశాలన్నింటినీ ఒకేగాట కట్టడం సుందరికాదని, బడుగుదేశాలకు సంపన్నదేశాలు యిచ్చే సహాయంకంటే ఆ దేశాలు ఆయుధాలకోసం పెట్టే ఖర్చు ఎక్కువగా వుందని అన్నారు.

దారిద్ర్యం, యుద్ధసమాదాలు అనునిత్యం ప్రపంచాన్ని వణుకు పీడిస్తున్నాయని యిచ్చాం యుద్ధంమూలంగా ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి నేడు అవరోధాన్ని ఎదుర్కొంటున్నదని అన్నారు.

ఈ మహాసభ బడుగుదేశాల గురించేగాక, తూర్పు పశ్చిమ దేశాల మధ్యగల సమస్యల గురించికూడా పరిశీలించవలసి వుంటుందని చెప్పారు.

సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, భారత్, తటస్థ దేశాల ప్రతినిధులు మహాసభ వేదిక నుండి చేసిన సూచనలపట్ల పోలెండ్ ప్రతినిధి సుముఖతను వ్యక్తంచేశారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వేదిక

ఐ. రాస. వాణిజ్యమహాసభపై ప్రావ్దా వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

వలసవాద విధానానికి, సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా బడుగు దేశాలు సాగించవలసిన పోరాటానికి "ఢిల్లీలో జరుగుతున్న ఐ.రాస. వాణిజ్యాభివృద్ధి మహాసభ" "ఒక వేదిక" అయ్యిందని. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు అభివర్ణించింది

మహాసభల చర్చల గురించి ప్రావ్దా వ్యాఖ్యానిస్తూ, అమెరికా, తదితర సామ్రాజ్యవాద దేశాలు, ఆర్థికంగా బడుగు స్థితిలో వున్న దేశాలపై పన్నిదేశాలకానికి తమ సామర్థ్యాలను విధానాన్ని అమలు పర్చటానికి వాణిజ్యాన్ని ఒక సాధనంగా వినియోగిస్తున్నాయని విమర్శించింది.

బడుగు దేశాల ఆర్థిక పరాధీన స్థితిని అవకాశంగా తీసుకొని బడుగుదేశాల ముడి సరుకుల్ని చౌకగా కొట్టి వేయటానికి, ఆ దేశాల సంపదనులూటీచేయటానికి సామ్రాజ్యవాదులు వాణిజ్యాన్ని ఒక సాధనంగా వినియోగించుకుంటున్నారని ప్రావ్దా.

ఇందిరాగాంధీతో సోవియట్ రష్యా రాష్ట్రవేత్తల భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

శాస్త్రీయ పరిశోధనా రంగంలో ఉభయ దేశాల మధ్య సహకారం గురించి ప్రముఖ సోవియట్ రాష్ట్రవేత్తల బృందం భారత ప్రధాని ఇందిరాగాంధితో నేడు చర్చలు జరిపింది.

సోవియట్ ప్రతినిధివర్గానికి ప్రముఖ శాస్త్రవేత్త ఎ. పి. దెమ్యాగెరోవ్ నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధివర్గం భారతదేశంలోని శాస్త్ర పరిశోధన సంస్థలను, పరిశోధనాలయాలను గత 15 రోజులుగా సందర్శించింది.

భారత శాస్త్రవేత్తల పనిని గురించి తమకు కేర్పడిన అభిప్రాయాలు సోవియట్ ప్రతినిధివర్గం భారత ప్రధానికి తెలిపింది.

భారతదేశంలోశాస్త్రీయపరిశోధనలవిషయంలో సహకారానికి సోవియట్ శాస్త్రవేత్తలు సంసిద్ధులేనని దెమ్యాగెరోవ్ ఇందిరాగాంధికి తెలిపారు.

సోవియట్ ప్రతినిధి వర్గం భారత దేశంలో పర్యటించేందుకు ఇందిరాగాంధి కృతజ్ఞత తెలిపారు.

పాట్నా మహాసభ దృశ్యాలు

విదేశీ సోహార్ద ప్రతినిధులు: కుడివుండి ఎడమవైపు: సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు పెర్షే. (మూడవవాడు) ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు విల్లార్స్ (అయిదవ వాడు) వర్మాడ్ (సిరియా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు (ఎడమివర వాడు) మంగోలియా కేంద్ర కమిటీ సభ్యుడు గోలోవ్ (తొమ్మిది) కెనిచి కెనిక్ (యుగోస్లావియా పార్టీ కార్యవర్గ సభ్యులు (చివర) మిగిలినవారు హంగరీ, జర్మనీ జనోస్లోవేకియా బల్గేరియా సింహళం కోస్టారికాకు చెందినవారు.

జాతీయప్రజాతంత్రసంఘటనకు పునాదిగా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత

కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిన రాజకీయతీర్మానంలోపేలుపు

కార్యానందనగర్ (పాట్నా) ఫిబ్రవరి 13

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను నిర్మించే కృషిలో పార్టీ కార్యకర్తలు, జాతీయ ప్రజాతంత్ర సంఘటన లక్ష్యాన్ని నిరంతరము తమ దృష్టిలో ఉంచుకోవాలనీ శక్తివంతమైన ప్రజా పోరాటాలద్వారా, బెంగాల్, పంజాబ్ బీహార్లలో మధ్యంతర ఎన్నికలకై కేంద్రాన్ని ఒప్పించి, తద్వారా, కేంద్రంలో వైతం కాంగ్రెసు స్థానే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల మిశ్రమ ప్రభుత్వ స్థాపనకై ముందుకు సాగాలని. కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ నేటి పాట్నాలోఏకగ్రీవంగా ఆమోదించిన రాజకీయ తీర్మానం స్పష్టం చేసింది.

నేటి ఉదయం విస్తృతసమావేశం మహాసభ ప్రారంభమైంది. రాజకీయ తీర్మానంపై కమిషన్ జరిపిన చర్చల నివేదికను శ్రీ యస్. కె. కృష్ణన్ మహాసభకు నివేదించారు.

ఈ కమిషన్‌లో ప్రతినిధులు, అభ్యర్థులు మొత్తం 190. మంది చర్చలలో పాల్గొన్నారు. చర్చల నిర్వహణకై కమిషన్ ఒక నారాయణ సంఘాన్ని ఎన్నుకున్నది అందులోనత్యపాల్‌దాంగ్, ఇ.బాలరామ్, తుంద్ర గుప్త దాసరి. యస్. యస్. వరూరి. శ్రీ ఎస్ ఎ. డాంగే. ఎస్. కె. కృష్ణన్‌గారలు సభ్యులు. కమిషన్ చర్చలను శ్రీ డాంగే అధ్యక్షత వహించారు.

రాజకీయ తీర్మానంలోని సాధారణ సంఖ్యను కమిషన్ ఆమోదించింది తీర్మానాన్ని సుస్పష్టం చేయడం, కమిషన్ ప్రతిపాదించిన హెచ్చు సవరణ అదేరీతిలోనిర్ణయించబడినా అని ఆంధ్ర ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బూటా వర్గం యొక్క ఏకైక సుస్థిర పాలక పార్టీగా విలవలేక కాంగ్రెసు పార్టీ క్రిందికి పోతున్నదని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

కాగా, కేంద్ర ప్రభుత్వ విధానంలో ఉండాలని కమిషన్ అభిప్రాయపడ్డది.

కమిషన్ చర్చల వివరాలను విస్తృతమైన సమావేశం. కమిషన్ తరపున ప్రతిపాదించబడిన సవరణలను ఆమోదించింది. ఉదయం సమావేశంలో నాలుగైదు మూడోవంతు సవరణలను ఆమోదించింది మధ్యాహ్నం సమావేశంలో మిగతా సవరణలను ఆమోదించబడ్డాయి.

కీలక సవరణలు

కేంద్ర మంత్రివర్గ విధానంలో వ్యక్తమౌతున్న మితవాద మొగ్గుయొక్క వ్యతిరేకతను తెలియజేసే ఒక సవరణపై ఓటింగ్ జరిగింది.

గత మూడేండ్లలో కేంద్ర ప్రభుత్వ విధానాలలో ఆటి కారణ మితవాదం వైపు ప్రమాదకరమైన మొగ్గు ఏర్పడుతున్నదని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బూటా వర్గం యొక్క ఏకైక సుస్థిర పాలక పార్టీగా విలవలేక కాంగ్రెసు పార్టీ క్రిందికి పోతున్నదని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

కాగా, కేంద్ర ప్రభుత్వ విధానంలో నున్న మితవాద మొగ్గు మౌలికమైనదనే సవరణను ప్రతినిధులు ఓటించారు.

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలో కమ్యూనిస్టుపార్టీ భాగస్వామి కావటం సరైనదా కాదా? అనే అంశంపై కూడా ఓటింగ్ జరిగింది.

ఉత్తర ప్రదేశ్‌లో మరియు ఇతర రాష్ట్రాలన్నిటిలో ఐక్య సంఘటన మంత్రివర్గాలలో కమ్యూనిస్టుపార్టీ భాగస్వామికావటం సరైనదేనని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లో పైకం సంయుక్త విధాయక్ దళ్‌లో చేరటం సరైనదేనని అభిప్రాయపడ్డారు. మంత్రివర్గంలో చేరటం సరైనదా కాదా అనే చర్చనీయాంశమైంది.

మంత్రివర్గంలో చేరటం సరైనదని కమిషన్ ప్రతిపాదించిన సవరణను 357 గురు ఓటు చేయగా, సవరణను వ్యతిరేకంగా 178 గురు వోటు చేశారు. 28 గురు తటస్థులుగా ఉన్నారు.

ఆ పిమ్మట వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యతను నిర్మించే క్రమంలో జాతీయ ప్రజాతంత్ర సంఘటన లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలనే కీలక సవరణను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు

వేర్పాటు విచ్ఛిన్నశక్తులతో కలిసివున్న మిశ్రమ ప్రభుత్వాన్ని కేంద్రంలో ఏర్పరచాలన్న సవరణను అధిక సంఖ్యాకులు ఓటించారు.

కేంద్రంలో ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వం

శక్తివంతమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించటం ద్వారా ప్రజాతంత్ర శక్తి

(మిగతా 2 వ పేజీలో)

'స్టే' ఉత్తర్వుపై అప్పీలుకు రాష్ట్రప్రభుత్వ సంకల్పం

అధిక భూమిశిస్తు వసూళ్ల సమస్యపై రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

హైదరాబాదు ఫిబ్రవరి 11

అధిక భూమిశిస్తు చట్టం క్రింద శిస్తు వసూళ్లను నిలుపు చేస్తూ ఆంధ్ర హైకోర్టు ఇచ్చిన 'స్టే' ఉత్తర్వును రద్దుచేయవలసిందిగా హైకోర్టును రాష్ట్రప్రభుత్వం అప్పీలుచేయనున్నదని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి బి. రాజు నేడిక్కడ యు యన్ ఐ. విలేకరికి తెలియజేశారు.

(అధిక) భూ మిశిస్తు చట్టంకింద శిస్తు వసూళ్లను నిలుపు చేయాలని హైదరాబాదు జిల్లా మేడిచెల్‌కాలూకా నుండి శ్రీ రామనత్య నారాయణ తదితరులు పెట్టుకున్న రిట్ దరఖాస్తును నేను హైకోర్టు తోసివుచ్చింది.

ఆంధ్ర ప్రాంతంనుండి లోగడ వచ్చిన ఇటువంటి రిట్ దరఖాస్తు నొకదానిని ఇదివరకు తోసివేయటం జరిగిందని అదే ప్రాతిపదికపైన ఈ దరఖాస్తునుకూడా తోసివేయటం జరుగుతున్నదని న్యాయమూర్తులు తెలియజేశారు.

అయితే పెద్దపాడు రైతులు 200 మంది దాఖలు చేసిన రిట్‌పిటిషన్ పై, ఆంధ్ర హైకోర్టు శిస్తు వసూళ్లను నిలుపు చేస్తూ 'స్టే' ఉత్తర్వు ఇవ్వటం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

చరణ్ సింగ్ అనిశ్చితస్థితి

ముఖ్యమంత్రిపదవి రాజీనామాపై

లక్నో, ఫిబ్రవరి 13

కొద్ది రోజులు రాజధాని వదిలి వెళ్ళిన ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి పదవికి తన రాజీనామా సమస్యపై ఎట్టిదైన నిర్ణయం తీసుకోలేదని తెలియచ్చింది.

ఈ విషయంలో తన స్నేహితులను, సహకారులను ఆయన విచారిస్తున్నట్లు తెలుస్తోంది తన పదవి విషయం ఏమి తెప్పాడో అని ఆయనను కలుసుకున్న పత్రికా విలేకరులకు ఆతురతగా కలిగింది.

ఈ నెల 14 వ తేదీన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఎట్టి పరిస్థితులలోనైనా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిస్తానని తెలియజేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈనెల 9 వ తేదీన సంయుక్తవిధాయక్ దళ్ సర్వసభ్యసమావేశం ఆమోదించిన సంకల్పం ప్రకటిస్తూ ముఖ్యమంత్రిపదవికి చేసిన రాజీనామాను ఉపసంహరించు కోవాలని కోరింది.

అదేరోజు శ్రీ చరణ్‌సింగ్ మీరట్‌నుండి ఢిల్లీవెళ్లి 5 రోజులవరకూ ఉత్తరప్రదేశ్ రాజధానికి రాలేదు.

రాష్ట్రప్రభుత్వాలపై రైల్వే మంత్రి ఆరోపణ

మంత్రిపై లోక్‌సభ సభ్యుల ఆగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ సి. యం. పూనాచా నేడు లోక్‌సభలో మాట్లాడారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వాలపై మోపిన ఆరోపణల పరిధిలో మద్రాసు, కేరళ సభ్యులతీవ్ర విమర్శలకు గురికావలసి వచ్చింది.

భాషా ఆందోళన సందర్భంలో కేరళ, మద్రాసు

క్రీడారంగం

ఇంగ్లండ్-వెస్టిండీస్ క్రికెట్ 5 వ రోజు

391 పరుగులకు వెస్టిండీస్ డిక్లేర్

ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్‌లో 19 పరుగులకే 4 వికెట్లు పతనం

కింగ్‌స్టన్, ఫిబ్రవరి 13 | జరుగుతున్న 2వ టెస్ట్ క్రికెట్ పోటీలో 5వ రోజున ఇక్కడ ఇంగ్లండ్ వెస్టిండీస్ జట్లు మధ్య | రోజున నేడు వెస్టిండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 391 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

అనంతరం ఆట ముగిసే సమయానికి రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 19 పరుగులకే 4 వికెట్లను కోల్పోయింది.

ఇప్పుడు ఇంగ్లండ్ గెలవాలంటే 155 నిమిషాలలో (2 గంటల 35 నిమిషాలలో) 157 పరుగులు చేయాల్సి ఉంది. నిన్న ప్రేక్షకులనుండి ఏర్పాటు వర్షం కురవటం మూలంగా జరిగిన కాలహరణం మేరకు రేపు మళ్ళీ ఆట జరుగుతుంది.

నేడు వెలుతురు సరిగా లేనందున ఆట ఆపివేయాల్సి వచ్చింది.

వెస్టిండీస్ కెప్టెన్ గేరీసోబర్స్ శతకం తప్ప 113 పరుగులు (నాటౌట్) చేసి, వెస్టిండీస్ స్కోరును 311కు పెంచాడు. నేడు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఓపెనర్స్ బాయ్‌కాట్, కొలిన్ క్రౌడేలు ఒక్క పరుగుకూడా చేయకుండానే సోబర్స్ చేతిలో బౌల్డైపోయారు.

అనంతరం వచ్చిన కెన్ బారింగ్‌టన్, జాన్ ఎడ్రిచ్‌లు 19 పరుగులకే బౌల్డైపోయారు.

ఈ విధంగా ఇంగ్లండ్ 19 పరుగులకు 4 వికెట్లు పోగొట్టుకుంది.

నేటికి స్కోరు ఈ విధంగా ఉంది:

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 376, వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 149, వెస్టిండీస్ 2 వ ఇన్నింగ్స్ (నిన్నటికి 5 వికెట్లకు 258) సర్స్ (స్టోన్ బౌ) 73, కామాచో (డి ఓలివీరాబౌ) 23, కాన్‌స్టాన్(బ్రోన్స్ బౌ ఎడ్రిచ్ కా) 36, బుచర్ (ఓలివీరాబౌ హార్ట్స్ కా) 25 ఫ్లెచర్ (బ్రౌన్ బౌ) 7, సాబర్స్ (నాటౌట్) 113, హాల్ (బ్రౌన్ ఎల్. బి. డబ్ల్యు) 35, మ్యూరే (బ్రౌన్ ఎల్. బి. డబ్ల్యు) 14, గిస్బర్ (బ్రౌన్ ఎల్. బి. డబ్ల్యు) 14 హాల్ (బ్రోన్స్‌బౌ హార్ట్స్ కా) 0, గిబ్స్ (నాటౌట్) 1.

ఎక్స్‌ట్రాలు (బైలు 33, లెగ్ బైలు 5 నోబాల్స్ 5) - 43; మొత్తం 9 వికెట్లకు 391 పరుగులతో డిక్లేర్.

వికెట్ల పతనం: 1.102, 2.122, 3.164, 4.174, 5.204, 6.317, 7.351, 8.383, 9.338.

బౌలింగ్: బ్రౌన్ 33.9.85.2. సోబర్స్ 27.4.91.1; బారింగ్‌టన్ 6.1.14.0 బ్రోన్స్ 30.4.90.3 డి ఓలివీరా 32.11.61.2 టిట్మస్ 7.2.32.1.

4 వ ఆంధ్రప్రదేశ్ క్రీడోత్సవాలు; ఫిబ్రవరి 16 నుండి

హైదరాబాదు, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి ఆధ్వర్యంలో లాల్ బహదూర్ స్టేడియంలో ఫిబ్రవరి 16 నుండి 18 వరకు నాలుగవ రాష్ట్ర క్రీడోత్సవాలు జరుగుతాయి.

పురుషులు, బాలురు, బాలికలకు అథ్లెటిక్స్, వాలీబాల్ కబడ్డీ బాడ్మింటన్‌లలో పోటీలు జరుగుతాయి. జిల్లామండలస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు సుమారు 800 మంది పోటీలలో పాల్గొంటారు.

16 వ తేదీ సాయంత్రం రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య ప్రారంభోత్సవం జరుపుతారు.

కేరళ పారిశ్రామికీకరణపై సోషలిస్టు దేశాలతో చర్చలు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 13

కేరళలో పరిశ్రమల స్థాపన విషయమై ఢిల్లీలోని సోషలిస్టు దేశాల ప్రతినిధులతోనూ కేంద్రమంత్రులతోనూ వివరమైన చర్చలు జరిపేందుకు కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్, పరిశ్రమల మంత్రి టి. వి. థామస్‌లు వచ్చేవారం ఢిల్లీ వెళ్ళటానికి నిర్ణయించుకొన్నారు.

ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ ఈ విషయాన్ని నేడు పత్రికలవారికి చెప్పారు. సోషలిస్టు దేశాల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన వరకే ప్రాథమిక సంభాషణలు జరిపిందని అన్నారు.

సోషలిస్టుదేశాలతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న ఒప్పందాల పరిధికి లోబడే కేరళ పారిశ్రామికీకరణకు మంచి అవకాశాలున్నాయని నంబూద్రిపాద్ పత్రికల వారి ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. ఇందుకు సంబంధించిన విషయాల గురించి సాకల్యంగా పరిశీలించేందుకు ఢిల్లీ వెళుతున్నానని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని చిన్న రేవుల అభివృద్ధితో పాటు, అనేక పథకాలు యివ్వడం ప్రభుత్వ పరిశీలనలో వున్నాయన్నారు. చిన్న రేవుల అభివృద్ధి పథకాల గురించి రాష్ట్ర పరిశ్రమల మంత్రి ఇదివరకే పోలెండ్‌లో చర్చలు జరిపారు.

విదేశాలతో రాష్ట్రప్రభుత్వమే ప్రత్యక్షంగా చర్చలు జరపడం వల్ల కేంద్రం వైఖరి ఎలా వుంటుందన్న ప్రశ్నకు, "ఇందులో ప్రత్యేకత ఏమీ లేదు; కేంద్రప్రభుత్వం తుదిదుకున్న ఒప్పందాల పరిధికి లోబడే. కేరళలో ఏవిధ్రమలు స్థాపించటానికి అవకాశం వుందో పరిశీలిస్తాం" అని అన్నారు.

అంతకుముందు హిందూస్థాన్ యంత్ర పరికరాల సంస్థ ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను సందర్శించి, గత పదేండ్లలో ఆ సంస్థ పొందిన అభివృద్ధి ప్రశంసనీయమైనదని నంబూద్రిపాద్ శ్లాఘించాడు.

లోక్ సభకు మండల్ రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్ లోక్‌సభ సభ్యత్వానికి జనవరి 29 న రాజీనామాచేశారని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రకటించాడు.

అత్యవసరంగా ఆశమించుకున్న ముఖ్యమంత్రి పదవికికూడా రాజీనామా యివ్వవలసింగా శ్రీ మండల్‌కు సలహా యివ్వడం మంచిదని జనతాపక్ష నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.



లీడ్ రైట్స్: కాయి పేడర్సు, మద్రాసు - 17



విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్ ఏలూరి ఆంధ్ర నరసింహారావు, ప్రధాన సంపాదకులు: పేరూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.